# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :3ఇ౦౦ (కాంప్లిమెంటరీ కాపీ) మంగళవారం23 జులై2024 పేజీలు : 12

Digital Edition


## అడుగడుగునా భయంతో సీఎం చంద్రబాబు

### వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



కూటమి ప్రభుత్వ పాలనపై వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అడుగడుగునా భయంతో సీఎం చంద్రబాబు విలవిలలాడిపోతున్నాడని మండిపడ్డారు. భయాన్ని పోగొట్టుకోవడానికి ప్రజల్లో భయాన్ని నింపడానికి హింసాఖాండ సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు.రాష్ట్రంలో అరాచక పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని..అందుకే ప్రభుత్వం వేసే ప్రతి అడుగులోనూ భయం కనబడుతోందన్నారు. అందుకే ప్రజల దృష్టిని మళ్లించే రాష్ట్రంలో అరాచకాలను ప్రోత్సహించడం ద్వారా భయానక పరిస్థితి తీసుకొస్తున్నారని విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండేదని చెప్పారు.ఈ మేరకు ఎక్స్లో వైఎస్ జగన్ స్పందిస్తూ.. 'కేవలం 50 రోజుల్లోనే ఈ ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఈ అరాచకపాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. అందుకే ప్రభుత్వం వేసే ప్రతి అడుగులోనూ భయం కనబడుతోంది.ఈ ప్రభుత్వం ఎంతగా భయపడుతోంది అంటే.. ఈ ఏడాది, అంటే 12 నెలల కాలానికి పూర్తిస్థాయి బడ్జెట్ కూడా ప్రవేశపెట్టలేక పోతోంది. దేశంలోనే తొలిసారిగా ఒక రాష్ట్రం ఒక ఏడాదిలో 7 నెలలు ఓట్ ఆన్ ఎక్కౌంట్ మీదే నడుస్తోంది అంటే ప్రభుత్వానికి ఎంత భయం ఉందన్న విషయం అర్థమవుతుంది. ఎన్నికల ముందు ప్రజలను మోసం చేస్తూ, మభ్య పెడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయలేని స్థితి ఉందని స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే చంద్రబాబు ఎంతగా భయపడుతున్నాడంటే.. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడితే, ఆ హామీలు అమలు చేయలేమన్న గుట్టు బయట పడుతుందన్న భయంఎన్నికల్లో చేసిన మోసపూరిత హామీలు, అమలు చేయని పరిస్థితిలో.., ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారో అన్న "భయం". అందుకే ప్రజల దృష్టిని మళ్లించే రాష్ట్రంలో అరాచకాలను ప్రోత్సహించడం ద్వారా భయానక పరిస్థితి తీసుకొస్తున్నారు. హత్యలు, దాడులు, దౌర్జన్యాలు, ఆస్తుల విధ్వంసం.. వీటన్నింటి ద్వారా ఎవరూ ప్రశ్నించే సాహసం చేయకూడదు అన్న పరిస్థితి సృష్టిస్తున్నారు.

## జేడీయూకి ఎదురుదెబ్బ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

ఎన్డీయే కూటమిలో ముఖ్యపాత్ర పోషిస్తున్న బిహార్ అధికార పార్టీ జేడీయూకి ఎదురుదెబ్బ తగిలింది. బిహారు ప్రత్యేక హోదాకు కావాల్సిన అర్హతలు లేవని కేంద్రం పార్లమెంట్ వేదికగా లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చింది.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఆదివారం ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏపీకి ప్రత్యేక హోదా కావాలని వైఎస్సార్సీపీ, బిహార్కు ప్రత్యేక హోదాపై ఆర్జేడీ, జేడీయూ, ఎల్జేపీ, అలాగే ఒడిశా కోసం బీజేడీ డిమాండ్ చేశాయి.




## ప్రతిపక్షనేత హోదాలో అసెంబ్లీ కి కేసీఆర్ ..?

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవనున్నారు. మంగళవారం(జులై 23) మధ్యాహ్నం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణభవన్లో బీఆర్ఎస్ శాసనసభపక్ష సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి కేసీఆర్ అధ్యక్షత వహించనున్నారు.

ఈ సమావేశానికి ముందు మంగళవారం ఉదయం నుంచి ప్రారంభమవనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత హోదాలో కేసీఆర్ తొలిసారిగా హాజరయ్యే అవకాశాలున్నాయని తెలుస్తోంది.బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఇదే అంశంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఇప్పటికి మొత్తం 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారిన నేపథ్యంలో కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కేసీఆర్ ఏం మాట్లడతారనేది ఆసక్తికరంగా మారింది.కాగా, తెలంగాణలో గతేడాది డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు కాలేదు. అయితే బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరయ్యే అవకాశాలున్నాయన్న ప్రచారం నేపథ్యంలో కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా లేదా అన్న విషయంపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.

## భవిష్యవాణి వినిపించిన భక్తురాలు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



నగరంలోని ఉజ్జయిని మహాకాళి బోనాల వేడుకలో భాగంగా భక్తురాలు స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. మట్టి బోనమైనా, స్వర్ణ బోనమైనా.. ఎవరు తీసుకొచ్చినా తాను సంతోషంగా అందుకుంటానని చెప్పారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పంటలు బాగా పండుతాయని తెలిపారు. వ్యాధులు రాకుండా ప్రజలను కాపాడతానన్నారు. ప్రజలను చల్లగా చూస్తానని చెప్పారు.లేకుండా చూసుకుంటాను. నేను సంతోషంగా ఉండటానికిచల్లని శాక పెడుతున్నారు. ఈసారి కూడా 5 వారాలుపప్పు బెల్లాలతో శాక పెట్టండి. పాడి పంటలు గతంలోలాగా పండించడం లేదు. రసాయనాలు ఎక్కువవాడుతున్నారు. అందుకే అనారోగ్యం. వాటినితగ్గించుకుంటే మీకు వ్యాధులు తగ్గుతాయి" అని స్వర్ణలతభవిష్యవాణి వినిపించారు.

## ఇక పద్మశ్రీ గ్రహీతలకు పింఛన్..

## ఉత్తర్వులు జారీ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు! పద్మశ్రీ అవార్డులు ప్రకటంచగానే శిల్పరామం లో ఘనంగా సత్కరించిన విషయం విదితమే! ఇటీవలే పద్మశ్రీ గ్రహీతలకు ఒక్కొక్కరికి 25 లక్షలు నజరానా అందించగా, ప్రతి నెలా 25 వేల రూపాయలు పింఛనుకు సంబంధించి ఇవాళ జివో విడుదల చేశారు. ఇక నుంచి ప్రతి నెల 25 వేల రూపాయల గౌరవ పెన్షన్ అందుతుందని సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కనుమరుగవుతున్న కళలను గుర్తించి, వాటిని భవిష్యత్తు తరాలకు అందించే కళాకారులను ప్రోత్సహించేందుకు సీయం రేంవత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అందులో భాగంగా ఇటీవలే పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప తదితరులకు ప్రతీ నెల25 వేల రూపాయల ప్రత్యేక పింఛన్ మంజూరు చేస్తూ జీవో జారీ చేసినట్లు వివరించారు. ఇక నుంచి సాంస్కృతిక శాఖ ద్వారా పింఛన్ డబ్బులు నేరుగా వారి ఖాతాల్లో జమ అవుతాయి.

## ధాన్యం సంబంధిత బకాయిలు విడుదల చేయండి

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి వినతి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



ధాన్యం సేకరణ, బియ్యం సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి రావల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

2014-15 ఖరీఫ్ కాలంలో అదనపు లెవీ సేకరణకు సంబంధించి రూ. 1468.94 కోట్ల రాయితీని పెండింగ్‌లో పెట్టారని కేంద్ర మంత్రికి వివరిస్తూ సంబంధిత పత్రాలన్నీ కేంద్రానికి సమర్పించిన విషయాన్ని తెలియజేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన 89,987.730 మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. అలాగే 2021 మే నుంచి 2022 మార్చి వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాష్ట్రానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కలిశారు. రాష్ట్రానికి బకాయిపడిన మొత్తాన్ని తక్షణం విడుదల చేయాలని కోరుతూ ఆ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు.

## కోయ బాషా దినోత్సవ శుభాకాంక్షలు.పోదేం వీరయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం భాష అనేది సమాజానికి ఆత్మ. కళలు, సాహిత్యం,సంస్కృతీ సంప్రదాయాలు, ఇతర అంశాలను తెలుసుకోవడం,అర్థం చేసుకోవడం,విశ్లేషించడం,పరిరక్షించడం కోసం అవసరమైన సాధనం.ఒక తెగ తరతరాల మనుగడంతా భాషతోనే ముడిపడి ఉందంటే అది వారి జీవనంలో ఎంతటి ప్రాముఖ్యత కలిగినదో అర్థం చేసుకోవచ్చు.ఇంతటి ప్రధానమైన కోయ భాష దేశంలో క్రమంగా అంతరించిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. కానీ తెలంగాణ ప్రభుత్వం కోయ భాష పరిరక్షణకు చర్యలు తీసుకుంటోంది.ఏజెన్సీ ప్రాంతాల్లో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఆదివాసీలు, గిరిజనుల సామాజిక అభివృద్ధికి పాటుపడుతోంది. ఈ క్రమంలో ఏజెన్సీ ప్రాంతాల్లోని మారుమూల గూడేల్లో ప్రాథమిక పాఠశాలలకు వచ్చే చిన్నారులకు తెలుగు గానీ,ఇతర భాషలు గానీ అర్థం కాకపోవడం,వాటిల్లో ప్రావీణ్యం లేకపోవడం వంటివి వారి విద్యాబోధనకు ప్రతిబంధకంగా ఉన్నాయి.దీనిని గమనించిన ప్రభుత్వం వీరికి ప్రాథమిక విద్యను కోయభాషలో అందించాలని సంకల్పించింది. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటోంది.కోయభాషను పరిరక్షిస్తూనే దానికి జీవం పోస్తోంది. ఈ సందర్భంగా ఆదివాసీలందరికీ కోయ భాష దినోత్సవ తెలంగాణ రాష్ట్ర డెవలప్మెంట్ చైర్మన్.పోదేం వీరయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ బాచుపల్లి కమిటీల ఏర్పాటు, నియామక పత్రాలు అందజేత



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని బాచుపల్లి బీజేపీ కమిటీ మెంబర్లను బాచుపల్లి అధ్యక్షుడు ప్రసాద్ రాజు ప్రకటించారు. బాచుపల్లి ఉపాధ్యక్షులుగా సుధాకర్ రెడ్డి, రపన్ కాశి,లను ప్రధాన కార్యదర్శి గా శివప్రసాద్,అశోక్ కుమార్ నాయక్ లను సెక్రెటరీగా శ్రీనివాస్ రెడ్డి , విజయ్ కుమార్ లను బీజేవైఎం అధ్యక్షులు గా భూపాల్ రెడ్డి ,మహిళా మోర్చా అధ్యక్షురాలుగా భార్గవి,ఓబీసీ మోర్చా అధ్యక్షులు గా ఉదయ్ కుమార్,టీచర్స్ సెల్ కన్వీనర్ గా అరుణ్ కుమార్,సోషల్ మీడియా కన్వీనర్ గా గొపతి సురేష్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు గా శ్రీధర్ కుమార్ లను ప్రకటించారు.ఈ సందర్భంగా బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలను అనుసరించి బాచుపల్లి లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, ప్రగతి నగర్ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి , నిజాంపేట్ అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, పార్లమెంటు సోషల్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి సైదులు, భాజపా సీనియర్ నాయకులు సాయి రెడ్డి , నిజాంపేట్ ప్రధాన కార్యదర్శి సచిన్, భాజాపా కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన ప్రజలు, నాయకులు..



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా తాను పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ను వివిధ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు, పలువురు కార్యకర్తలు తన నివాసం వద్ద కలిశారు. పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. వివేకానంద నగర్ కాలనికి చెందిన పలువురు ఈ నెల 29 న జరిగే నల్ల పోచమ్మ తల్లి తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## నకిలీ విలేకరుల అరెస్టు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విలేకరుల అవతారమెత్తి బంధువులనే బ్లాక్ మెయిల్ చేయబోయి కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులకు చిక్కారు.ఈ ఘటనలో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. సీఐ కరుణాకర్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.ఈనెల 15న కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన దాసరి సాంబశివరావుకు దూరపు బంధువు దాసరి పూర్ణ అనే మహిళను ఆమె భర్త కొట్టి చంపాడు.అక్రమ సంబంధమే ఈ హత్యకు కారణమని,ఈ విషయాన్ని పేపర్ లో వార్త రాయకూడదు అనుకుంటే మాకు డబ్బులు ఇవ్వాలంటూ మృతురాలి కుటుంబ సభ్యులను బ్లాక్ మెయిల్ చేసిన ఘటనలో విలేకరుల మంటూ చెప్పుకుంటూ తిరుగుతున్న ఐదుగురిని ఆదివారం అరెస్టు చేసినట్లు వెల్లడించారు.అక్రమ సంబంధమే ఈ హత్యకు కారణం అంటూ మృతిరాలి కొడుకు దాసరి కార్తీక్ ను బెదిరించి ఎలాగైనా డబ్బులు తీసుకోవాలని చూశారని తెలిపారు.మృతురాలి కొడుకు కార్తీక్ కు శ్రీనివాస్ ఫోన్ చేసి రిపోర్టర్ నని చెప్పి మీ తల్లి అక్రమ సంబంధం పెట్టుకున్న కారణంగానే మీ తండ్రి చంపాడని పేపర్లో వార్త రాకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలంటూ బెదిరించినట్లు తెలిపారు.మళ్లీ కొద్ది సేపటికే ఫోన్ చేసి మా మనుషులు ఇంటికి వచ్చి మిగిలిన విషయాలు మీతో మాట్లాడుతారు అని చెప్పి ఫోన్ లో బ్లాక్ మెయిల్ చేసినట్లు చెప్పారు.అదే రోజు రాత్రి దాసరి కార్తీక్ ఇంటికి శ్రీనివాస్, దాసరి సాంబశివరావు మరో ముగ్గురు వ్యక్తులు రమేష్,రాజేష్,గణేష్ వెళ్లి పత్రికా విలేకరులమని చెప్పి బెదిరించారని కార్తీక్ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు స్పష్టం చేశారు.విచారణ చేపట్టగా ఈ ఐదుగురు విలేకరుల ముసుగులో బెదిరింపులకు పాల్పడినట్లు తేలడంతో ఐదుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

## పెద్దల మిత్రుల సహాయంతో 40వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన పోతరవేని క్రాంతి



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 22

మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట్ కి చెందిన చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయి నిరుపేదలైన కుంట సమ్మక్క సందీప లైన అక్కచెల్లలకి సంబంధించిన ఇల్లు మంథని లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గాను పూర్తిగా నేలమట్టం కావడం తో మత్స్యపారిశ్రామిక మంథని అధ్యక్షులు పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ అయిన పోతరవేని క్రాంతి సందర్శించి వారి మిత్రుల సహాయం తో 40,000/- వేల రూపాయలు వారికి అర్థక సహాయం అందించారు...వారు మాట్లాడుతూ తల్లితండ్రులు లేని ఈ నిరుపేద ఆడబిడ్డలను ప్రభుత్వం వెంటనే ఆదుకొని వారికి పక్క ఇల్లు ను నిర్మించి ఇవ్వాలని సంబంధిత అధికారులకు మరియు మంత్రివర్యులు శ్రీధర్ బాబు ను బోయిన్ పేట్ గ్రామ ప్రజల తరుపున వేడుకొని విజ్ఞప్తి చేసారు...

## వాసుదేవ ఆశ్రమంలో గురుపౌర్ణమి సందర్భంగా తల్లిదండ్రులకు పాద పూజ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీ వాసుదేవ ఆశ్రమంలో గురుపూర్ణిమ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం గీత శ్రీధరాచార్యుల సమక్షంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.ఇందులో భాగంగా హనుమాన్,సాయిబాబా విగ్రహాలకు ఉదయం నుండి సుప్రభాత సేవతోపాటు పాలభిషేకం, షోడశ పూజ హనుమాన్, సాయి చాలీసా పారాయణము కార్యక్రమాలను నిర్వహించారు, సాయంత్రం చిన్నారులచేత వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆధ్యాత్మిక గురూజి ఋషి ప్రభాకర్ శిష్యులు ఆధ్యాత్మికవేత్త డి రాజు గురువును, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ లను గురుపౌర్ణమి పురస్కరించుకొని గురు సత్కారం, పాదపూజ కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త డి రాజు గురువు పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. తల్లిదండ్రుల పట్ల ఎల్లప్పుడూ భక్తిశ్రద్ధలతో ఉంటామని, వారు చెప్పే మాటలు వింటామని, సద్బుద్ధితో ప్రవర్తిస్తామని తల్లిదండ్రుల సుముఖముగా ప్రమాణం చేయించారు.అనంతరం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ అజ్ఞాన అంధకారాలను తొలగించేవాడే గురువని మనకు ఆది గురువులు తల్లిదండ్రులే అని ఈ సందర్భంగా వారిని పూజించుకోవడం సర్వోత్తమమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ ఆశ్రమం ఆలయ ధర్మకర్త బ్రహ్మానంద రావు ఒకులాదేవి, సీనియర్ జర్నలిస్టు సర్వేపల్లి రమేష్ కుమార్, హనుమంతరాయ శర్మ, హరి రాఘవేంద్ర, సాయి శ్రీజ, కార్తీకాచార్యులు, సూర్యనారాయణ, రామకృష్ణ, పద్మావతి, శంకర్రావు, భారతి, కమలమ్మ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన నాగోల్ ఎస్ఐ- తుప్పరి శ్రీనివాస్



ప్రజా గొంతుక / మల్రిగూడ: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వట్టిపల్లి గ్రామస్తుడు కారింగ్ శ్రీనును, నాగోల్ ఎస్ఐ తుప్పరి శ్రీనివాస్ పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు. ఏదైనా ఇబ్బంది ఉంటే తనని సంప్రదించమని వారికి సూచించారు. ఎస్ఐ శ్రీనివాస్ చేసిన సహాయానికి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కృతజ్ఞతలు తెలిపారు.

## భద్రాచలం వద్ద క్రమక్రమంగా పెరుగుతున్న గోదావరి.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు
50 అడుగులు చేరుకొనే అవకాశం.
భద్రాచలం వద్ద ప్రస్తుత గోదావరి నీటిమట్టం 48.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద ఇప్పటికే గత రాత్రి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయిన విషయం అందరికీ విదితమే, కాగ గత మూడు రోజులుగా భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరుతున్న వరద నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించిన అధికారులు. ఈరోజు 12 గంటల తర్వాత రెండో ప్రమాదం హెచ్చరిక జారి చేసిన అధికారులు 48 అడుగులు దాటిన గోదావరి ఈరోజు గోదావరి 50 అడుగులు చేరుకొనే అవకాశం. పై నుండి వచ్చి చేరే వరద బట్టి వరద యొక్క పూర్తి వివరాలు వెల్లడించనున్న అధికారులు.

## "సాంకేతిక సమస్య" పేరుతో నిలిపివేసిన రుణమాఫీని రైతులందరికీ వర్తించేలా రుణమాఫీ చేయండి



మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ ...
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్ కుమార్ ను కలిసి రైతు రుణమాఫీని సాంకేతిక లోపం పేరుతో అందరికీ కాకుండా కొందరికే రుణమాఫీ వర్తింప చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రెండు లక్షల రూపాయల లోపు రుణాలను ఎటువంటి నిబంధనలు లేకుండా మాఫీ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద గౌడ్ మాట్లాడుతూ....ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ రైతులందరికీ రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులలో ఆశలను రేకెత్తించి ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని నిబంధనలు, సాంకేతిక లోపం పేరుతో అందరికీ వర్తింప చేయాల్సిన రుణమాఫీని కొందరికే వర్తింపచేసి మాకు రుణమాఫీ జరుగుతుందనుకున్న రైతుల ఆశలను అడియాసలుగా మార్చింది. నాట్లు వేసే సమయంలో ఓట్లు లేవని రుణమాఫీని నీరు గార్చాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి పదేళ్లపాటు కెసిఆర్ మార్గదర్శకత్వంలో సంవత్సరంలో రెండుసార్లు రైతుబంధు పేరుతో పంట సహాయాన్ని అందించి వ్యవసాయాన్ని పండుగగా మార్చి గతంలో ఎన్నడూ లేని విధంగా 2014 - 2023 వరకు 300 శాతం అధిక వరి ధాన్య ఉత్పత్తితో తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మారుస్తే, కానీ నేడు రైతుబంధు పథకంలో లోపాలను ఎత్తిచూపుతో అసెంబ్లీలో చర్చ పెట్టి కొత్త నిబంధనలను చేర్చడం చూస్తుంటే రైతుబంధు పథకాన్ని ప్రభుత్వం నీరుగార్చే విధంగా వ్యవహరిస్తుంది. రైతుబంధు పథకంలో మేడ్చల్ జిల్లాకు 39 కోట్లు రావాల్సి ఉండగా 11 కోట్ల చెల్లించి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. రైతుబంధు పథకానికి రైతు భరోసా పథకంగా మారుస్తూ రైతులకు ఎటువంటి పెట్టుబడి సహాయం అందించకుండా రైతు వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ నిలిచింది. ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకొని సాంకేతిక లోపం పేరుతో నిలిచిపోయిన రుణమాఫీని ఎటువంటి నియమ నిబంధనలతో సంబంధం లేకుండా రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీని వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, డైరెక్టర్ మధు, నాయకులు చింతల దేవేందర్ యాదవ్, మహేష్ యాదవ్ మరియు మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలింపు.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశానుసారం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్య నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నెల రోజులలో కాన్పు సమయం ఉన్న గర్భిణీ స్త్రీలను డా.దివ్య నయన నేతృత్వం లో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి 12 మందిని తరలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలనుండి క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఓదెల మండల కేంద్రానికి చెందిన పి.విజయ లక్ష్మీ గ్రామ శివారులో సర్వే నెంబర్ 426 లో పట్టా భూమి లో మెగ్గు రమా దేవి చేపట్టిన అక్రమ నిర్మాణానికి ఇంటి నెంబర్ కేటాయించవద్దని, దానిని కూల్చివేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం పట్టణానికి చెందిన సిద్ది భీమయ్య జంగాలపల్లి గ్రామం సర్వే నెంబర్ 218 లో 16 గుంటల తన భూమిలో బాదె సాంబయ్య అనే వ్యక్తి బాత్ రూమ్ నిర్మించు కున్నాడని, దానిని పూర్తిగా కూల్చివేసి భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు రామగుండానికి చెందిన జి.నాగలక్ష్మీ తన భర్త 02 ఏప్రిల్ 2020న మరణించాడని, తన భర్త డెత్ సర్టిఫికెట్ ఇప్పటి వరకు రాలేదని, దీని వల్ల తనకు వితంతువు పెన్షన్ రావడం లేదని, తనకు వెంటనే తన భర్త డెత్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలైన గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ లబ్ధి చేకూరని అర్హులు ఎవరైనా ఉంటే గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రశీదుతో ప్రజా పాలన సేవా కేంద్రం ద్వారా తమ దరఖాస్తులు సమర్పించవచ్చని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ భవనం ఆధునీకరణ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
టాస్క్ భవన ల్యాబ్, క్లాస్ రూమ్ ఏర్పాటుకు చర్యలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



టాస్క్ భవనం ఆధునీకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయని , పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి టాస్క్ భవనం ఆధునీకరణ పనులను తనిఖీ చేశారు. పెద్దపల్లి టాస్క్ భవన ఆధునీకరణ పనులను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతంచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, టాస్క్ భవనంలో పూర్తి చేసిన ఫ్లోరింగ్, మెట్లకు వుడెన్ టైల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తర్వాత మంత్రి సమయం తీసుకుని టాస్క్ భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని, దీనికీ వీలుగా పెండింగ్ పనులను 5 రోజుల లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. టాస్క్ కేంద్రంలో ల్యాబ్, క్లాస్ రూమ్ ఏర్పాటుకు అవసరమైన ఫర్నిచర్ సిద్ధం చేయాలని, త్వరగా ల్యాబ్ , క్లాస్ రూమ్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టాస్క్ మేనేజర్ కు సూచించారు. అనంతరం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పి.ఆర్. – డి. ఈ. శంకరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమెల్సీ తో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు ఎమ్మెల్సీ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి తమ కులానికి ఎన్నో రకాల హామీలు ఇచ్చిన కాంగ్రెస్ గవర్నమెంట్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ముదిరాజ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిందిగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కొరగా సానుకూలంగా స్పందించి వారి హామీలను ప్రభుత్వానికి చేరే వరకు కృషి చేస్తానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో చినంగి వెంకటేశం ముదిరాజ్, సత్యనారాయణ, ఏంబరి ఆంజనేయులు, శ్రీనివాస్, అశోక్ కుమార్, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బి జె పి దేవరకొండ ఓ బి సి ఆధ్వర్యం లో ఎం ఆర్ ఓ కి వినతిపత్రం



ప్రజా గొంతుక జూలై 21 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని దేవరకొండ ఎం ఆర్ ఓ కి బీజేపీ బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ దాసు చండీశ్వర్ ఆద్వర్యం లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ కుమార్ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాళ్ళ వెంకటేష్ పాల్గొని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ పేరుతో బిసి లకు ఇచ్చిన హామీలన్నీ 100 రోజుల లోపే అమలు చేస్తామని ప్రగల్బాలు పలికి నేటికి ఆరు నెలలు పూర్తి అవుతున్న ఒక్క హామీ నెరవేర్చనందున %శీఎఽ% ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతిపత్రం అందచేయడం జరిగింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తక్షణమే ప్రతి ఒక్కటి అమలు చేయాలని లేని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమించి బీసీల తరఫున పోరాటం చేస్తామని జరగబోయే పరిణామాలకు ప్రభుత్వంమే బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ఎస్ లో టిఎల్ఎం మేళా "శిక్షా సప్తాహ్"




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం కొలనూర్ లోని జెడ్పిహెచ్ఎస్ లో టిఎల్ఎం మేళా "శిక్షా సప్తాహ్"లో భాగంగా సోమవారం మొదటిరోజున జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులచే బోధనాభ్యసన ప్రక్రియను సులభతరం చేసే పరికరాలను (టి ఎల్ ఎం) తయారు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు ఎన్. మేసుదాస్ మరియు పాఠశాల సిబ్బంది పర్యవేక్షణలో విద్యార్థిని, విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని వారి వారి వివిధ విషయాలలో వారి వారి ప్రతిభను కనబరిచినారు అని ఒక ప్రకటనలో తెలియజేశారు

# లంబాడి సంఘాల జేఏసీ వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని ధర్నా

ప్రజా గొంతుక జులై 21 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని ఈనెల 26న ఢిల్లీ, ఏఐసీసీ ఆఫీస్ మరియు జంతర్ మంతర్, పార్లమెంటు ముందు లంబాడి సంఘాల జేఏసీ ధర్నా చేస్తున్నామని కేతావత్ బాబురామ్ నాయక్ ఒక ప్రకటనలు తెలిపారు లంబాడి సామాజిక వర్గానికి రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని లంబాడి సంఘాల జేఏసీ ఆధ్వరంలో ముట్టడికి పాల్గొంటున్నారని మీడియా సమావేశంలో అన్నారు

# లేబర్ అధికారి డి,రవీందర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన...

జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన డి రవీందర్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందించిన భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ,,కార్మికుల క్లైమ్, లేబర్ కార్డు విషయంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు వస్తే సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరునారి రాజు, కోశాధికారి ఎస్కే షరీఫ్, కార్యదర్శి ఇటికాల సుధాకర్ ,మంథని మండల అధ్యక్షుడు నామని పుల్లయ్య, ముత్తారం మండల అధ్యక్షుడు కొలని కుమారస్వామి, తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు

# 505 మంది అభ్యర్థులు డీఎస్సీ పరీక్షకు హాజరు...

డి.ఈ.ఓ –డి.మాధవి.
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో సోమవారం డిఎస్సీ పరీక్షకు 505 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం జరిగిన ఉపాధ్యాయ నియామకాల డీఎస్సీ పరీక్షకు మొత్తం 550 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 505 మంది అభ్యర్థులు హాజరయ్యారని, మంథని జేఎన్టీయూలో 200 మంది అభ్యర్థులకు 179 మంది అభ్యర్థులు, పెద్దపల్లిలోని మదర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాలలో 170 మంది అభ్యర్థులకు 158 మంది అభ్యర్థులు, ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 180 మంది అభ్యర్థులకు 168 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యా శాఖ పరంగా ఒక అబ్జర్వర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, సోమవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డి.ఈ.ఓ. ఆ ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా

యాదాద్రి భువనగిరి జూలై 22 ప్రజా గొంతుక ప్రతినిధి



భువనగిరిలో సోమవారం విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ చేస్తూ పోలీసులు ఆపడంతో ధర్నా చేయడం జరిగింది విద్యార్థులకు పెండింగ్లో ఉన్న 7000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేలాది మంది విద్యార్థులు భువనగిరి బాయ్స్ ప్రభుత్వ కాలేజీ నుంచి ఫినిష్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగోల్ల రాందే వ్ నాయకులు ఎడ్ల మహాలింగం మణికంఠ గౌడ్ వట్టే మధు నితీష్ కుమార్ నుంచి మహేష్ నవీన్ సిద్దు ఆకాష్ సతీష్ రమేష్ శ్రీకాంత్ మనోజ్ ఓంప్రకాష్ బింగి దీపక్ రమాదేవి మానస సుప్రియ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

# దోర్నాలపల్లి చెరువుకు దారేది?

కబ్జాకు గురైన నక్షబాట
ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు,గ్రామస్తులు
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



రైతులు వ్యవసాయం చేసుకునేందుకు నీటి కొరత లేకుండా భూగర్భజలాలు కాపాడుకునేందుకు ఏర్పాటు చేసినటువంటి చెరువులకు నక్ష బాటలు కబ్జాకు గురి కావడంతో వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారింది.మండల పరిధిలోని దోర్నాలపల్లి గ్రామంలోని పోతిరెడ్డి చెరువుకు, రైతుల పొలాలకు వెళ్లే తాతల కాలం నాటి నక్షబాటను హైదరాబాద్ కు చెందిన వ్యక్తి చుట్టుపక్కల భూమిని కొనుగోలు చేసి నక్షబాటను ఆక్రమించాడు.దీంతో చుట్టుపక్కల రైతులు, గ్రామస్తులు చెరువుకు వెళ్లే నక్షబాటను విడిపించి తమకు న్యాయం చేయాలని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.మేము పుట్టకముందు నుంచి ఈ బాట ఉండేదని, ఇటీవల కొంతమంది కొనుగోలు చేసి ఆ బాటకు అడ్డంగా గేటుని ఏర్పాటు చేసి, పొలం చుట్టూ కడ్డీలు పాతి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారని రైతులు తహసిల్దార్ ముందు మొరపెట్టుకున్నారు.దోర్నాల్ పల్లి గ్రామ శివారులోని  సర్వే నెంబర్ లో హైదరాబాద్ కు చెందిన వ్యక్తి పొలం కొనుగోలు చేసి నక్ష బాటను తన పొలంలోకి ఆక్రమించి ప్రహరీ ఏర్పరచుకొని పెద్ద గేటు పెట్టి పోతిరెడ్డి చెరువుకు, చుట్టుపక్కల పొలాల రైతులను పోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువుకు వెళ్లే నక్ష బాట కబ్జాకు గురి కావడంతో చెరువు కింద వ్యవసాయం చేసే రైతులు జీవనాధారం కోల్పోతున్నారు.కనీసం మూగజీవాలకు చెరువులో నీరు త్రాపడానికి కూడా దారి లేకుండా పోయిందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.  ఈ విషయంపై తహసిల్దార్ పురుషోత్తం వెంటనే స్పందించి సర్వేయర్ తో సర్వే చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రమోద్ రెడ్డి , శ్రీనివాస్,రామ్ రెడ్డి , నాగేందర్ రెడ్డి, చంద్ర నాయక్ ,సురేష్ గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు రిజర్వేషన్లు ఉండాలి.

నూనె వెంకటస్వామి
యాదాద్రి భువనగిరి జూలై 22 ప్రజా గొంతుక ప్రతినిధి



దివ్యాంగులకు ప్రపంచ క్రీడలు నిర్వహిస్తున్న ఆధునిక ప్రపంచం మనది. దాని నుండి నేర్చుకోవలసిన, ఆలోచించవలసిన అనేక అంశాలు ఉన్నవి. ప్రజా సేవకు ప్రజా విధి నిర్వహణలకు మనోవైకల్యం ఒకటి మాత్రమే సాధ్యం కాదు. అంగవైకల్యంతో నిమిత్తం లేకుండా దేశంలో అన్ని రంగాల్లో, అనేక రంగాల్లో దివ్యాంగులు రాణిస్తున్నారని, సివిల్ సర్వీసెస్ లో కూడా దివ్యాంగులకు రిజర్వేషన్లు ఉండాలని" ప్రజా పోరాట సమితి %ూ.=ూ.ూ% రాష్ట్ర అధ్యక్షులు. నూనె వెంకట్ స్వామి సోమవారం ప్రజా గొంతుక ప్రతినిధితో మాట్లాడుతూ అన్నారు

# మన ఊరు-మన బడి బిల్లులు వెంటనే చెల్లించాలి..

# దోమ మండల సర్పంచ్ లు, ఎంపీటీసీలు  స్కూల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



వికారాబాద్:దోమ మండలం లో ని వివిధ గ్రమ పంచాయతీ లకు సంబంధించిన అనగా బొంపల్లి, ఐనాపూర్,బడేంపల్లి,దిరసంపల్లి,దాదాపూర్, పెద్ద తండా చిన్న తండా, కొత్తపల్లి,గుండాల్,మల్లెపల్లి,కిష్టపూర్ గ్రామాల ఉన్నత,ప్రాథమిక పాఠశాలలో గత ప్రభుత్వం మన ఊరు మన బడి కింద స్కూల్ మరమ్మత్తులు,టాయిలెట్స్,డ్రింకింగ్ వాటర్,కిచెన్ చెడ్డలు నిర్మించడం జరిగింది...వాటికి గాను గత రెండు సంవత్సరాల క్రితమే ఎంబీ నమోదు చేయడము జరిగింది..కానీ ఇప్పటి వరకు పనులకు సంబంధించిన బిల్లు లు రాలేదు...ఇదివరకే ఎన్నో సార్లు కలెక్టర్ ల దృష్టికి తీసుకపోగా...గత కలెక్టర్ సర్ గారు ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే అమౌంట్ రిలీజ్ అవుతుంది అని త్వరలో అమౌంట్ పడుతుంది అని తెలిపారు...కానీ ఇప్పటి వరకు బిల్లుల కు సంబంధించిన అమౌంట్ విడుదల చేయలేదు,మేము అప్పులు తెచ్చి, బంగారం తాకట్టు పెట్టి పనులు చేశామని..వాటికి వడ్డీ కట్టలేకపోతున్నాము అని,పనులకు సంబంధించిన బిల్లు లు ఇప్పియలని లేకుంటే స్కూల్ లకు తాళాలు వేస్తామని తెలిపారు. కలెక్టర్ సర్ కు బిల్లు ల విషయము తెలపగ 15 రోజులో ఆముంట్ పడతాయి..అని సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ మాజీ సర్పంచులు,మాజీ స్కూల్ చైర్మెన్లు,కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులకు ల్యాప్ టాప్ లను అందించిన...



ఎమ్మెల్యే విజయరమణ రావు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

మహిళలు,వికలాంగుల సంక్షేమ శాఖ వారి సహకారంతో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన చల్లా తిరుపతి కి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సంక్షేమ శాఖ సహకారంతో ల్యాప్ ట్యాప్ ను అందించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మహిళలు,వికలాంగుల సంక్షేమ శాఖ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సమావేశం



ప్రజా గుంతక జూలై 21 డివిజన్ ప్రతినిధి  సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్లగొండ

దేవరకొండ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి అధ్యక్షన నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని, సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్పట్టణ అభివృద్ధికి కావలసిన నిధులు ముఖ్య మంత్రి  రేవంత్ రెడ్డి  మాట్లాడి,నిధులు తెచ్చి పట్టణం అభివృద్ధి చేసుకుందాంప్రతి వార్డులో సమస్యలను అడిగి తెలుసుకోని పరిష్కారించాలి అన్నారు.అధికారులు లక్ష్యంగా ఉండకూడదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించడంతో పాటు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేలా అధికారులు  చొరవ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి వార్డులో నాణ్యమైన 24 గంటల విద్యుత్ నిరంతరంగా విద్యుత్ అందేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు..ప్రస్తుతం ఈదురు గాలుల వల్ల కరెంటు తీగలపై చెట్లను పడకుండా ముందస్తుగానే చెట్లను తొలగించాలని అధికారులను సూచించారు..పట్టణ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు..బదిలీ లో వెళుతున్న అధికారులను ఎమ్మెల్యే  శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మంతు వెంకటేష్, పట్టణ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తా

బాధితులకు తల ఒక్కరికి పదివేల చొప్పున రూ .3 లక్షల 10వేలు అందజేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ఎదురుగా ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్థానాన్ని, తనవంతుగా తన శాసనసభ సభ్యుడిగా వచ్చిన జీతాన్ని బాధితులకు తల ఒక్కరికి పదివేల చొప్పున రూ .3 లక్షల 10వేలు అందజేసినట్లు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం హుజరాబాద్ అంబేద్కర్ చౌరస్తా ఎదురుగా బాధితులను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శించి ఒక్కో దుకాణానికి తక్షణ సాయంగా ఎమ్మెల్యే జీతం నుండి 3 లక్షల పదివేల రూపాయలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందజేయడంతో పాటు తన వంతుగా రేకుల షెడ్డుల కొరకు లక్ష రూపాయలు ఇచ్చానన్నారు. అన్ని ప్రమాదం జరిగిన తర్వాత ఆర్డీవో, తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్ సందర్శించి పరిశీలించి పూర్తి నివేదికను ప్రభుత్వానికి నివేదించినప్పటికీ వారం రోజులు దాటిన కనీస నష్టపరిహారం మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ అగ్నిప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించకపోవడం వారిని ఆదుకునేందుకు కనీస ప్రకటన చేయకపోవడం మంత్రి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధితులను పట్టించుకోవడం లేదనీ,

అధికారులు వచ్చి ఎంక్వయిరీ చేసి వెళ్లిపోయారు కానీ ఎలాంటి వారికి ఆర్థిక సహాయము చేయకపోవడం బాధాకరమన్నారు. అగ్ని ప్రమాద బాధితులు తెలంగాణ రాష్ట్రంలో లేరా జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి గాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గాని వర్తించరా అని ఆయన ప్రశ్నించారు. పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం జరిగి లక్షలాది రూపాయల ఆస్తి నష్టం జరిగితే కనీసం పరామర్శించకపోవడం జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చిన్న చూపుకు నిదర్శనం కాదా అని కౌశిక్ ప్రశ్నించారు. అగ్ని ప్రమాద బాధితులను ఆర్థికంగా ఆదుకోకపోతే తక్షణమే బాధితులతో కలిసి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తానని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. ఇట్టి విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో తాను ప్రస్తావిస్తాననీ స్పష్టం చేశారు. బాధితులకు శాశ్వత ప్రతిపాదికన పునరవాసం కల్పించి అన్నవిధాల ఆదుకోవాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు.అకాల వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు బాగు చేయాలి: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో హుజురాబాద్ నియోజకవర్గంలో పలుచోట్ల రోడ్లు వంతెనలు దెబ్బతిన్నాయని ప్రభుత్వం తక్షణమే స్పందించి వాటిని బాగు చేయించాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. వీణవంక మండలం వల్లభాపూర్, మామిడాలపల్లి, మల్లన్నపల్లి, జమ్మికుంట మండలం రాఘవరెడ్డిపేట -టేకుమట్ల బ్రిడ్జి, ఇల్లంతకుంట కమలాపూర్ హుజురాబాద్ మండలాల్లోని పలు గ్రామాలలో అంతర్గత రోడ్లు, మురుగు కాలువలు శిథిలమై ప్రజలు అవస్థలకు గురవుతున్నారని తక్షణమే వాటిని బాగు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మునిసిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ కలిపాక నిర్మల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి, తాసిల్దార్ విజయ్ కుమార్ తో పాటు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు బాధితులు పాల్గొన్నారు.ఘనంగా కౌన్సిలర్ తిరుమల్ రెడ్డి జన్మదిన వేడుకలు:హుజురాబాద్ మున్సిపల్ నాలుగవ వార్డు కౌన్సిలర్ ప్రతాప తిరుమల్ రెడ్డి జన్మదిన వేడుకలను అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తిరుమలరెడ్డిచే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కేక్ కట్ చేయించారు కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు నిండు నూరేళ్లు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ తో పాటు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుమల్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న సిబ్బందిని ఘనంగా సత్కరించిన వైద్యాధికారి



ప్రజా గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ట్రాన్స్ఫర్ పై వెళుతున్న మహిళా ఆరోగ్య కార్యకర్తలకు రిలీవింగ్ ఆర్డర్స్ అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన మాటూరు పేట వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు.మాటూరులో పనిచేసిన పి సత్యవాణి కి దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ మహాదేవపురం మర్లపాడు లో పనిచేసిన పి మరియమ్మ కి సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ కాకరవాయి ఆతుకూరులో పనిచేసిన టి సరస్వతి కి వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ వైరా కు బదిలీ ( ట్రాన్స్ఫర్)అయిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన హెల్త్ సూపర్వైజర్ భాస్కర్ రావు మరియా రాణి నర్సింగ్ ఆఫీసర్ రజిత డేటా ఎంట్రీ ఆపరేటర్ కిరణ్ మరియు మాటూరుపేట వైద్య సిబ్బంది.

# ఓదెల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత...

అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలంలోని బిజెపి మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఓదెల తాసిల్దార్ బి,యాకన్నకు వినతి పత్రం అందజేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ,, రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా,,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు కింది విషయాలపై హామీ ఇచ్చారు రిజర్వేషన్లు ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు.స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్,మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు.గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు.బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు.అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు.బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారు.సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్టుగా అర్థమవుతుంది.ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదు.పై విషయాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మీకు నిరసన తెలియజేస్తూ తద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం అయినది. ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఓదెల మండలం అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, దళిత మోర్చా మండల అధ్యక్షులు సకినాల కృష్ణ, బీసీ మోర్చా మండల అధ్యక్షులు,పేరవేణి సతీష్,తాళ్లపెల్లి శ్రీనివాస్, ఇరవేణి అనిల్ రావ్, రామినేని రాజేంద్రప్రసాద్, రాచర్ల అశోక్, కారంగుల నవీన్,దేవరకొండ అరవింద్, తాళ్లపల్లి శివ, మేకల నిఖిల్ యాదవ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ కేసు కొట్టివేత

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మడుపల్లి, జిగుమాడు, ఇల్లందులపాడు గ్రామపంచాయతీలను మధిర మున్సిపాలిటీ కలపొద్దని పోరాట ఉద్యమ కేసులు ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి పోరాటాలు ఆపలేరు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు.సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ కేసును ఈరోజు మధిర కోర్టులో కొట్టు వేయడం జరిగింది. గత 8 సంవత్సరాల క్రితం మడుపల్లి గ్రామపంచాయతీని మున్సిపాలిటీలో విలినం చేయొద్దని చేసిన పోరాటానికి బదులుగా సిపిఎం నాయకులు పై మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో 13 మందిపై పెట్టిన కేసు, ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వటం జరిగింది. ఈ జడ్జిమెంట్లో జడ్జి ఈ కేసును తప్పుడు కేసుగా భావించి కొట్టివేయటం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి పోరాటాలు ఆపలేరని ప్రజల కోసం పోరాడుతున్న ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టొద్దని ఆయన సందర్భంగా పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు. కొత్తగా రూపొందించిన నూతన చట్టాలు ఉద్యమకారులను మరింత అణిచివేసే విధంగా ఉన్నాయని చట్టాలు పేద ప్రజలకు ఉపయోగపడేవిగా ఉండాలన్నారు. అదేవిధంగా మధిర మున్సిపాలిటీలో మడుపల్లి, జీలుగుమాడు, ఇల్లందలపాడు గ్రామ పంచాయతీలను మునిసిపాలిటీలో కలిపి ఆ గ్రామ ప్రజలపై అధిక పన్నులు మోపుతున్నారని, రోజు పని చేస్తేనే పూట గడవని ఈ గ్రామ ప్రజలకు గ్రామీణ ఉపాధి పథకాన్ని దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మధిర మున్సిపాలిటీలో కలిపిన ఆ గ్రామ ప్రజల జీవన విధానంలో, వసతుల్లో మార్పు రాకపోగా అధిక బారాలతో తల్లడిల్లుతున్నారని విచారణ వ్యక్తం చేశారు.ఈ కేసులో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులూ మాచర్ల భారతి జిల్లా కమిటీ సభ్యులు మేరుగు సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, పట్టణ,మండల కార్యదర్శులు మండవ ఫణింద్ర కుమారి, మందా సైదులు, మాజీ పట్టణ కార్యదర్శి పాపినేని. రామ నర్సయ్య,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, ఎస్.నాగేశ్వరరావు,వుట్లా శంకర్రావు,వడ్రాణనపు మధు, వూట్ల అజయ్, మడిపల్లి గ్రామ నాయకురాలు వెంకట్రావమ్మ తదితరులు పై ఈ కేసు నమోదు కావడం జరిగింది. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ 13 మంది కోర్టుకు తిరుగుతున్నారు.ఈ కేసును ప్రముఖ న్యాయవాదులు దిరిశాల జగన్మోహన్ రావు మేడేపల్లి సతీష్ లు వాదించి ఈ కేసును గెలిపించారు. వారికి ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

# భారీ వర్షాలతో జాగ్రత్త ఎస్సై రాఘవేందర్ గౌడ్



ప్రజా గొంతుక/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/బొమ్మలరామారం

రాష్ట్రంలో గత రెండు రోజులుగా తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలతో మండల పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రాఘవేందర్ గౌడ్ తెలిపారు. వానలు ఎడతెరిపి లేకుండా కురవడంతో చెరువులు కుంటలు నిండి రోడ్లు నీళ్లతో నిండి లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయని అవసరమైతే తప్ప ప్రజలెవరు బయటికి రావద్దని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామాలలో శిథిలావస్థ స్థితిలో ఉన్న ఇళ్లలో ఎవ్వరు ఉండొద్దని అవి వానికి తడిసి కుంగి కూలిపోయే ప్రమాదం ఉందని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు సురక్షితమైన ప్రాంతంలో ఉండాలని సూచించారు. వీటితోపాటు ఇనుప కరెంటు స్తంభాలను తాకడం ముట్టుకోవడం లాంటివి చెయ్యకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మండల వ్యాప్తంగా పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని ప్రజలు ఎవరైనా ఆపదలో ఉన్నారంటే వెంటనే స్థానిక పోలీసు అధికారులకు గానీ లేదా 100కి కాల్ చేసి సమాచారం అందిస్తే తక్షణమే సహాయ చర్యలు చేపడతామని తెలిపారు.

# పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం నందు 19వ బోనాల ఉత్సవంలో భాగంగా చివరి రోజు పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో అన్న ప్రసాదములు స్వీకరించినారు. అని ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎస్ మోహన్ బాబు తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి బుర్ర స్వామి గౌడ్ ముదిగొండ రమేష్ గుండు శ్రీహరి గౌడ్ చిట్టంపల్లి జంగయ్య ఈడ్దుల విజయ్ గంగాధర్ గణేష్ అత్తాపురం అంజిరెడ్డి ఇల్లువర్తి రవీందర్ కంచర్ల ప్రవీణ్ రెడ్డి బాలగోని శ్రీకాంత్ మరియు గ్రామ ప్రజలు ఆలయ అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి కి అవార్డుల పంట320 జి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




జిల్లాలో బెస్ట్ క్లబ్ గా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి,బెస్ట్ ప్రెసిడెంట్ గా లయన్ సాదుల వెంకటేశ్వర్లు కి అవార్డులు

2023 - 24 లయనిస్టిక్ సంవత్సరంలో చేసిన సేవలకు గాను లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి కి అవార్డుల పంట పండింది. నిన్న సాయంత్రం కరీంనగర్ లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి గవర్నర్ లయన్ హనుమండ్ల రాజిరెడ్డి ఈ అవార్డులను ప్రదానం చేశారు. 320 జి జిల్లాలో 1 ఫస్ట్ బెస్ట్ క్లబ్ గా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి 30 లక్షల రూపాయలతో 1010 సేవా కార్యక్రమాలు చేసి సర్వీస్ ట్రోఫీ ని గెలుచుకుంది, అలాగే క్లబ్ అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు జిల్లాలో 1ఫస్ట్ బెస్ట్ ప్రెసిడెంట్ గా అవార్డు ను అందుకున్నారు, నూతన క్లబ్ లను స్థాపించిన%శీ%దుకు గాను బెస్ట్ క్లబ్ ఎక్స్టెన్షన్, మధుమేహ క్యాంపు లను నిర్వహించినందుకు గాను బెస్ట్ క్లబ్ దయబెటిక్,బెస్ట్ క్లబ్ హంగర్ రిలీఫ్,బెస్ట్ క్లబ్ నీడ్ బేస్డ్ ఆక్టివిటీస్, బెస్ట్ క్లబ్ అడాప్షన్ అఫ్ స్కూల్స్, బెస్ట్ క్లబ్ గా బ్యానర్ గెలుచుకోవడం తో పాటు మొత్తం 6 కేటగిరీ లలో అవార్డులు వచ్చాయి. అలాగే వ్యక్తిగత కేటగిరీలలో నూతన క్లబ్ లను స్థాపించినందుకు గాను లయన్ బాబురావు కి, లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి కి బెస్ట్ ఎక్స్టెంషన్ అవార్డు, ఉత్తమ సేవలకు గాను లయన్ బొడ్ల మహేష్ కి బెస్ట్ సపోర్టింగ్ అవార్డు, లయన్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి కి బెస్ట్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ అవార్డు, లయన్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు కి బెస్ట్ నీడ్ బేస్డ్ ఆక్టివిటీస్ అవార్డులు వరించాయి.అలాగే గత సంవత్సరం జిల్లా మొత్తం లో చేసిన ఉత్తమ సేవలకు గాను లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు జిల్లాలోని 110 క్లబ్బులలో డిస్ట్రిక్ట్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డుతో పాటు పలు అవార్డులు గెలుచుకున్నారు, లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సెక్రటరీ లయన్ వేల్పుల రమేష్, ట్రెజరర్ లయన్ గంట్ల రాంచంద్రారెడ్డి అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిని ప్రస్తుత జిల్లా గవర్నర్ లయన్ ఎన్, వి, రావు ,ఉప గవర్నర్ లు లయన్ కోదండ రామ్, లయన్ మోర బద్రేశం, పీడీజీ లు లయన్ డాక్టర్ టి,వి రావు, లయన్ డాక్టర్ ఆర్,విజయ, లయన్ వేణుమూర్తి, లయన్ చిదుర సురేష్, లయన్ ప్రమోద్ కుమార్ రెడ్డి, లయన్ శ్రీనివాస్ రెడ్డి,కావేటి రాజగోపాల్, లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సభ్యులు అభినందించారు.

# గురుకుల పాఠశాలనీ సందర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారుగడ్డలో ఉన్న తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సందర్శించారు. మునుగోడు అభివృద్ధి ప్రధాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాఠశాలను మొత్తం తిరిగి విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకి కావలసినటువంటిమౌలిక వసతులు కల్పించడం లో కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే తప్పదు ఈ గురుకుల పాఠశాలనీ తెలంగాణ రాష్ట్రంలోని నెంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. 11,ఎకరాలలో ఉన్నటువంటి ఈ పాఠశాలని విద్యార్థులకు వెసులుబాటుగా ఉండే విధంగా తరగతి గదులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా ఈ పాఠశాలను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ ఎంపిపి తాడూరి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,ఉబ్బువెంకటయ్య బోయ దేవేందర్ సుర్వి నరసింహా గౌడ్ కౌన్సిలర్లు సైదులు శ్రీధర్ బాబు చింతల సాయిలు ప్రిన్సిపాల్ సరోజామ్మ తదితరులు పాల్గొన్నారు.



## స్పేస్ ఆన్ వీల్స్ ఎగ్జిబిషన్ ని సందర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లోని బాలికల గురుకుల పాఠశాల కళాశాల వద్ద అంతరిక్షం పై ,అంతరిక్ష ప్రయోగాలు,అంతరిక్ష వాహక నౌకలపై అవగాహన కల్పించే విధంగా బస్సులో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ని సందర్శించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు అంతరిక్షం, అంతరిక్ష ప్రయోగాలపై అవగాహన కల్పించడానికి, అంతరిక్ష రంగంలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా స్పేస్ ఆన్ వీల్స్ ఎగ్జిబిషన్ బస్సులను భారతదేశ వ్యాప్తంగా తిప్పుతున్నామని ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ బస్సులో అంతరిక్ష ప్రయోగ కేంద్రాలు, అంతరిక్షంలోకి పంపించే రాకెట్లు, అవి మోసుకెళ్లే శాటిలైట్లు, ఏ విధంగా అంతరిక్షంలోకి ప్రవేశపెడతారనే విషయాలకు సంబంధించి అర్థమయ్యే విధంగా ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్లో చంద్రయాన్, ఆదిత్య యల్ వన్ ల ప్రయోగాలు, పిఎస్ఎల్వి వాహక నౌకలు, జి ఎస్ ఎల్ వి వాహక నౌకల ద్వారా వివిధ శాటిలైట్ లను వాటికక్షలో ఎలా కూర్చోబెడతారు అనే విషయాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రదర్శిస్తున్నారు. విద్యార్థిని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఎగ్జిబిషన్ ని ఏర్పాటు చేసిన అధికారిని, సైంటిస్ట్ ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభినందించారు.

## అమాలి కార్మికుల కూలి రేట్లు పెంపుకై సహకరించండి



డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ విజ్ఞప్తి
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఫెర్టిలైజర్స్ షాపులో లోడింగ్ అన్లోడింగ్ పనులు నిర్వహించే హమాలీ కార్మికుల కూలి రేట్ల పెంపుదలకై సహకరించాలని ఫెర్టిలైజర్స్ సుల్తానాబాద్ యాజమాన్యానికి జిల్లా హమాలి కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డిమాండ్ నోటీస్ ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ తెలిపారు ఈ సందర్భంగా కడారి సునీల్ మాట్లాడుతూ,, నిత్యవసరల సరుకులు అగ్గి మండుతున్నాయని కొనబోతే కొరివి అమ్మబోతే అడవిలాగా సామాన్యుని జీవన విధానంపై పెరుగుతున్న ధరలు చిందరవందర చేస్తున్నాయని అన్నారు. రికార్డు తే కాని డొక్కాడని అమాలి కార్మికుల కూలి రేట్లు పెంచడానికి ఫెర్టిలైజర్స్ యాజమాన్యాలు ముందుకు రావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. లేని సందర్భంలో ఆగస్టు లో ఏ రోజు నుండైనా మెరుపు సమ్మెలకు దిగాల్సిన పరిస్థితులు ఎదురవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ శీనురాజు,అంజయ్య, చంద్రయ,శ్రీను,కాకా,రవి,శివ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపురం గురుకుల పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మించాలి




ఊటుకూరి రత్నాకర్ మాదిగయం ఎస్ యఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు.
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధి ర నియోజకవర్గంలోని ముదిగొండ గురుకుల బాలుర పాఠశాలను కృష్ణాపురం లోని కవిత ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో గత కొంతకాలం నుంచి కొనసాగిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు సొంత భవనాన్ని నిర్మించాలని అదేవిధంగా హాస్టల్లో బెడ్స్ ఏర్పాటు చేయాలని డైనింగ్ హాల్లో బల్లాలను ఏర్పాటు చేయాలని విద్యార్థులకు భోజనం మెనూ ప్రకారం అందించడం లేదని వారికి మెనూ ప్రకారం అందించాలని విద్యార్థులకు సరిపడా బోధనా సిబ్బందిని నియమించాలని. ఆరో తరగతి వాళ్లకు ఒక్క ఉపాధ్యాయురాలు మాత్రమే ఉన్నారు కావున వెంటనే సరిపడా సిబ్బందిని నియమించాలని హాస్టల్లో ఉన్నఅన్ని సమస్యలను పరిష్కరించాలని యం ఎస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఊటుకూరి రత్నాకర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యం ఎస్ పి రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ యం ఎస్ యఫ్ మధిర మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాదిగ బొబ్బిళ్ళపాటి రత్న కుమార్ మాదిగ పల్లె కంటి సుధీర్ మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండల కేంద్రంలో మృతి చెందిన టేకుపల్లి యాదమ్మ కుటుంబాన్ని మాజీ ఎంపిటిసి బొమ్మెన అరుణ ఆంజనేయులు పరామర్శించి, నేనున్నాను ధైర్యం చెప్పి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపిటిసి బొమ్మెన అరుణ ఆంజనేయులు సభ్యులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా అల్వాల నరసింహరావు, కర్రే భాస్కర్, యాదగిరి, బి యాదగిరి, జంపయ్య, ఉపేందర్ ,పోచయ్య పాల్గొన్నారు.

## ఆత్మకూరు (ఎం) మెయిన్ రోడ్ నుండి సబ్ మార్కెట్ వరకు డబల్ రోడ్డు నిర్మించాలి



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలోని మోత్కూర్ -భువనగిరి ప్రధానమెయిన్ రోడ్ నుండి సబ్ మార్కెట్ వరకు గుంతలతో కూడిన చిన్న రోడ్డు ఉండడంతో పలు సమస్యలపై మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రధాన మెయిన్ రోడ్డు నుంచి సబ్ మార్కెట్ వరకు డబుల్ రోడ్డు ను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ చేపట్టిన పోరుబాటలో కార్యక్రమంలోభాగంగా సోమవారం మండల కేంద్రంలోని అంగడి (సంత) లో మండల కేంద్రంలో డబల్ రోడ్డు నిర్మించాలని పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వేములబిక్షం మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై బీటీ రోడ్డు దెబ్బతిని కంకర తేలి, అన్ని గుంతలు ఏర్పడి గుంతలలో నీళ్లు నిలిచిపోవడంతో ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరిగే అంగడి (సంత) లో కూడా అన్ని గుంతలు ఏర్పడ్డాయని, అంగడిలో బాత్రూం లేక దూరప్రాంతాల నుంచి వచ్చే మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బాత్రూములు, మంచినీటి వసతి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో డబల్ రోడ్డును ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని, ఈప్రభుత్వమైన వెంటనే స్పందించి మండల కేంద్రంలో డబల్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని సిపిఎం పార్టీమండల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారుఈ కార్యక్రమము లో సిపిఎం మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, గుణబోయిన స్వామి, నార్కట్పల్లి ఆగయ్య, బట్టు వీరయ్య, మధుసూదన్, ఎం. పుల్లయ్య, టి. అంజయ్య, ఆర్. సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ బస్టాండ్ లలో పోలీసుల తనిఖీలు...



పెద్దపల్లి ఏసిపి గజ్జి,కృష్ణ
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లాలో గంజాయిఅక్రమ రవాణా,వినియోగంనియంత్రణ ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ పెద్దపల్లి డీసీపీ చేతన ఆదేశాల మేరకు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పర్యవేక్షణ లో పెద్దపల్లి సిఐ కృష్ణ ఎస్సై లక్ష్మణరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసిపి కృష్ణ మాట్లాడుతూ,,పెద్దపల్లి రైల్వేస్టేషన్లో స్థానిక బస్టాండ్ లో యువత, ప్రజల ఆరోగ్యం ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల వంటి వాటిని అరికట్టడం, రవాణా,నియంత్రణ లో భాగంగా నార్కోటిక్ ట్రయినింగ్ స్నిఫర్ డాగ్,స్పెషల్ పార్టీ సిబ్బంది తో ముమ్మరంగా జిల్లా కేంద్రంలో,పార్సెల్ సర్వీస్ కేంద్రాలు,అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్,రవాణా బ్యాగులను,ప్రయాణికుల బ్యాగ్ లను తనిఖీ చేయడం జరిగింది అన్నారు. గంజాయి,డ్రగ్స్,ప్రభుత్వ నిషేధిత ఉత్పత్తుల రవాణాన, నియంత్రణ లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. మాధకద్రవ్యాలు రవాణా, విక్రయాలు,గంజాయి పంటలు సాగు చేసిన వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం జిలకుంట గ్రామానికి చెందిన సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరిమల్ల ఐలయ్య గౌడ్ ఇటీవల మరణించకగా వారి దశదినకర్మకు హాజరై వారి ఫోటోకు ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో సురేష్,ఐలయ్య, వేయికండ్ల తిరుపతి, రవి,పుల్ల రెడ్డి,జున్ను తుల రవీందర్ రెడ్డి, బూర బాబు,రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వాడ రిజర్వాయర్ ను సందర్శించిన: ఏ ఈ, రాహుల్ భాస్కర్.



జూలై 22 సోమవారం పోలవరం (ప్రజా గొంతుక విలేఖరి): పోలవరం మండలంలోని లక్ష్మీనారాయణ దేవి పేట కొవ్వాడ రిజర్వాయర్ ను ఏఈ రాహుల్ భాస్కర్ సందర్శించారు. తదనంతరం కొవ్వాడ రిజర్వాయర్ ఏఈ తెలిపిన వివరాల ప్రకారం కొవ్వాడ రిజర్వాయర్ సామర్థ్యం 90,05 టీఎంసీలు కాగా ప్రస్తుతం రిజర్వాయర్లో 88,10 టీఎంసీల నీటిమట్టం నమోదయిందని తెలిపారు. మూడు లూయిస్ గేట్లకు గాను ఒక గేట్ నుండి 330 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేసినట్లు ఏఈ తెలిపారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వల్ల కొండ వాగులు ఉధృతంగా ప్రవహించడంతో కొవ్వాడ జలాశయంలోకి వరద నీరు చేరుతుండడంతో అవుట్ పాల్ లూయిస్ ద్వారా గోదావరిలోకి ప్రవహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.



## కేసీఆర్ ఫోటోతో రాజకీయ పబ్బం గడిపిన మాజీ ఎం ఎల్ ఏ సునీత కు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను విమర్శించే హక్కు లేదు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారి పై అనుచితంగా మాట్లాడిన మాజీ ఎంఎల్ఏ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నీ విమర్శిస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూరెండుసార్లు కేసీఆర్ ఫోటో తో ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎక్కడ అభివృద్ధి చేసిందో చూపించాలి అన్నారుమహిళా గవర్నర్ ను దుర్భాషలాడినప్పుడు విప్ గా, సాటి మహిళగా నోరు పడేసుకున్నప్పుడు ఎక్కడ పోయిందో మీ నైతికత అని విమర్శించారు.తెలంగాణ దొరల పాలన నుండి విముక్తి కలిగించి ప్రజా పాలన వైపు నడిపిస్తూ ప్రజా సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలను అమలు పరుస్తూ రైతు రుణమాఫీ, రైతుభరోసా మరియు రైతు భీమా లాంటి సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ ప్రజల మన్ననలను పొందుతూ ప్రజా పాలన నడిపిస్తున్న మా ప్రభుత్వం పై గాని మా నాయకులపై విమర్శలు చేయడం తగదన్నారుఅధికారం లేకపోయినా నియోజకవర్గ సంక్షేమం అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న ప్రజా నాయకులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారి పట్ల అడ్డగోలుగా నోరు పడేసుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కందడి అనంత రెడ్డి, ముద్దసాని సిద్దులు, జన్నాయికోడే నగేష్, తండ శ్రీశైలం గౌడ్, బాశబోయిన పాపయ్య, కందాడి దశరథ రెడ్డి, పోతగానీ మల్లేశం, ఎలగందుల శ్రీను, లోడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోడ్డు చినుకు పడితే చిత్తడే



మైసమ్మ చెరువు తండా రోడ్డు దుస్థితి చూడతరమా
పట్టించుకునే నాధుడే లేడా- గ్రామస్తుల ఆవేదన
గుంతలమయంగా మారిన రోడ్డు- ఇబ్బందులు పడుతున్నా వాహన చోదకులు
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి మండల పరిధిలోని సొండే పూర్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రమం మైసమ్మ చెరువు తండా కు వెళ్ళే రోడ్డు చినుకు పడితే చిత్తడే అన్న చందంగా మారిందనే చెప్పవచ్చు. ముందే గుంతలుగా ఉన్న ఈ రోడ్డు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డు బురదమయంగా మారడంతో గ్రామస్థులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. వానొస్తే చాలు ఈ రోడ్డుపై పాదచారులు నడిచే పరిస్థితి లేకుండా పోయిందంటే. గత పాలకులు గ్రామ అభివృద్ధికి ఎంత కృషి చేశారనే విషయం ఇట్టే తెలుస్తుంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికీ వెళ్లే రోడ్డు మరమత్తులు చేపట్టాలని గ్రామస్తులు, వాహన దారులు కోరుతున్నారు.

## జిల్లా ఆశ్రమ పాఠశాల నూతన అధికారికి ఘనంగా సన్మానం





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ఉన్నతాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమలాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పరిధిలోని వివిధ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కోటాజీ బదిలీపై వెళ్లినప్పటి నుంచి ఇంచార్జిగా బాధ్యతలు స్వికరించిన మల్లేశం ను కూడా ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు.పెండింగ్లో ఉన్న పాత బిల్లులు మీ ఆధ్వర్యంలో వచ్చేలా చేయాలని తెలిపారు. ప్రతి ఆశ్రమ పాఠశాలకు మరింత నిధులు కేటాయించేలా ప్రభుత్వాన్ని కోరాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాల వరలక్ష్మి, బాలచందర్,సుందర్ రాజ్,విక్రమ్ సింగ్,రాజన్న,సబిత,బసన్న,నర్సింగరావు,విజయ్, రాజు,శేషరావు,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్



మాజీ మంత్రి ఆర్, దామోదర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ చేస్తున్నట్లు మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 7, 20, 22 వార్డుల్లో మూడవ రోజు మార్నింగ్ వాక్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా పరిష్కారం కాని ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో మందుల వాడను గాలికి వదిలేశారని పేర్కొన్నారు. 11 కేవీ కరెంట్ లైన్ తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. 7వ వార్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఈఈ జీకేడీ ప్రసాద్, నాయకులు చెంచల శ్రీనివాస్, కక్కిరేణి శ్రీనివాస్, అంజద్ అలీ, బైరు శైలేందర్, కుంభం రేణుకరాజేందర్, శనగాని రాబాబు, అన్నెపర్తి రాజేష్, చంటిబాబు, బాలు గౌడ్, మైబెల్లి, పాపారావు, జాని, రమేష్, నవీన్ గౌడ్, కృష్ణ, సాయి చందు, రవి చరణ్, సత్యనారాయణ, నరేష్, బండారు మధు, రాములు, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజుల ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



ముదిరాజులను బీసీ డీ నుండి బిసి ఏ గా మార్చాలని డిమాండ్
ముదిరాజుల సంఘ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన ముదిరాజు సంఘం నాయకులుముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు ఈదుల యాదగిరి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముదిరాజులను బీసీ డీ నుండి బిసి ఏగా మార్చాలని ప్రధాన డిమాండ్ తో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు ఈదుల యాదగిరి నాయకత్వంలో సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏగా మార్చాలని ప్రధాన డిమాండ్ తో సూర్యాపేట ఎమ్మార్వో కి వినతి పత్రం ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఉన్నటువంటి అన్ని మండల కేంద్రాల్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ముదిరాజుల ను బిసి డి నుండి బీసీఏ గా మార్చి ముదిరాజులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ముదిరాజులకు మత్స్య పారిశ్రామిక సొసైటీ ఏర్పాటు చేసి 1000 కోట్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ముదిరాజులకు 75 శాతం సబ్సిడీతో కూడినటువంటి నిధులను ప్రతి సభ్యునికి ప్రతి సభ్యునికి అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు మాజీమున్సిపల్ ఫ్లోర్ ఆకుల లవకుశ, సూర్యాపేట టౌన్ మధ్య పారిశ్రామిక శాఖ చైర్మన్ పారగండ్ల కోటయ్య ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు సారగండ్ల సురేష్,జిల్లా ఉపాధ్యక్షులు నల్లమేకల వెంకన్న, సూర్యాపేట టౌన్ అధ్యక్షులు గుంటి సైదులు, పిట్టల మహేందర్,కోమటికుంట సొసైటీ చైర్మన్ నూకల నాగరాజు, టౌన్ యోజన సంఘం అధ్యక్షులు పూలబోయిన సైదులు, ఎనిమిదవ వార్డు అధ్యక్షులు అంతటి మల్లయ్య,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పలారం బండి ఊరేగింపులో పాల్గొన్న ముఖ్యఅతిథి మాధురి ప్రిథ్వీరాజ్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 22

సంగారెడ్డి జిల్లా కంది మండలం, బేగంపేట్ గ్రామంలో ఆషాడ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా ఈదులకంటి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న పటాన్చెరు యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పటాన్చెరు నియోజకవర్గం, గడ్డపోతారం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆషాడ మాసం బోనాల ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న పటాన్చెరు యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్

## గురుకుల పాఠశాల కళాశాల, వసతి గృహాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రం లోని బాలికల గురుకుల పాఠశాల కళాశాల, వసతి గృహాలను తనిఖీ చేసి అన్ని బ్లాకుల్లోని డైనింగ్ హాల్, బాత్రూమ్స్, డార్మెటరీ హాల్ క్లాస్ రూమ్స్, నిద్రించే గదులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. భోజన వసతి, నిద్రించే గదులు, వాష్రూమ్స్, బాత్రూమ్స్ లలో పరిశుభ్రత పై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాత్రూమ్స్ లో ఎగ్జిట్ ఫ్యాన్ పనిచేయక పోవడం నిద్రించే గదులకు ఉన్న కిటికీలకు మెష్ డోర్స్ ఊడినా పట్టించుకోక పోవడం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల పాఠశాల వసతిగృహల్లాలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థినులు. గురుకుల పాఠశాల కళాశాలలో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కను నాటిన శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. వారు మాట్లాడుతూమునుగోడు నియోజకవర్గంలో ఉన్న పేద విద్యార్థినుల కోసం 11 ఎకరాల విస్తీర్ణంలో 1983లో దీన్ని ప్రారంభించారు.గత కొన్ని రోజులుగా ఈ వసతి గృహాల్లో సమస్యలు ఉన్నాయని నా దృష్టికి వచ్చింది.దాంట్లో భాగంగానే తనిఖీ చేయడానికి వచ్చానని అన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నాం.రాబోయే బడ్జెట్లో విద్య వైద్యంపై ఎక్కువ నిధులు కేటాయిస్తాం హాస్టల్లో పిల్లల స్థితిగతులు సమస్యలు చూసిన తర్వాత చాలా బాధనిపించింది.గతంలో చౌటుప్పల్ కేజీబీవీ లో కొన్ని సమస్యలు పరిష్కరించాం. నియోజకవర్గంలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తా అని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే మెస్ చార్జీలను పెంచే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నాణ్యమైన భోజనం అందే విధంగా మెస్ చార్జీలను పెంచేందుకు కృషి చేస్తా అని అన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను విమర్శించే స్థాయి నీకు లేదు.

ప్రజా గొంతుక/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/తుర్కపల్లి



తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని,ఆలేరు నియోజకవర్గ ప్రజల పక్షాన నిలిచి ప్రజా సేవ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక భూమికను పోషిస్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని విమర్శించే హక్కు గాని ఆ స్థాయి గాని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి లేదని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నాయకత్వంలో 6 గ్యారెంటీలను అమలు చేసుకుంటూ రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన్న హామీ మేరకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత దేశ చరిత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని కొనియాడారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసిఆర్, కేటిఆర్ లు రాష్ట్ర అభివృద్ధిని గాలి కోదిలి లక్షల కోట్ల రూపాయలు సంపాదించారని మొన్న జరిగిన అసెంబ్లీ,పార్ల మెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా బుద్ధి రాలేదా అని ప్రశ్నించారు.? తమరు అధికారంలో ఉన్నప్పుడు దాచు కోవడం దోచు కోవడమే తప్ప ఆలేరు నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.రాష్ట్రన్ని ,ఆలేరు నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ఎరుకల హెమే%శీ%దర్ గౌడ్, బందారపు బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరి కుటుంబాని అన్నివిధాలా అదుకుంటా గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు



వెల్దండ మండలం రాఘుయపల్లి గ్రామానికి చెందిన రాయకంటి గిరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు, ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారినీ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి,అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మెండే కొండలు యాదవ్, మెండే శ్రీను,బర్కం గణేష్, శవ్వ నర్సింహా,రాజు,శ్రీనివాస్, పెద్ద యాదయ్య, యాదయ్య,కుమార్,ఇదన్న, శ్రీను, మహేష్, యాదగిరి, శ్రీహరి, తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబాని పరామర్శించిన తలసాని కృష్ణారెడ్డి



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన గౌడుగు బంగారమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి కుటుంబ సభ్యులను రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి పరామర్శించడం జరిగింది.అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,వారి ఆత్మ కి శాంతి చేకూరాలని కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ దేశం వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి కడల సంతోష మల్లేష్ , మదన్ మోహన్ రావు, వట్టెపుకృష్ణయ్య , రంగయ్య, పాపయ్య ,ఓర్సు రాములు,కంకల శ్రీశైలం, తాండ్ర తిరుపతి, యాదగిరి, అల్లుడు కృష్ణ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మా పరిగి అభివృద్ధికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించండి

ముకుంద నాగేశ్వర్, టీ జేఏసీ చైర్మన్, వికారాబాద్ జిల్లా.
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ , ప్రజా ప్రతినిధుల మరియు జిల్లాకు ప్రాతినిథ్యం వహించిన మంత్రుల చేతగానితనం, అభివృద్ధిపై అవగాహనరాహిత్యం, వ్యక్తిగత స్వార్థం వల్ల దశబ్దాలుగా విద్య, ఉద్యోగ, ఉపాధి, మౌలిక వసతుల కల్పన, పరిశ్రమల ఏర్పాటు లాంటి అభివృద్ధికి దూరంగా ఉంచబడింది కావున ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాం,పరిగి సాగునీటి రంగ అభివృద్ధికి ప్రాణహిత-చేవెళ్ల మరియు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పాస్ 2 పనులకు బడ్జెట్ లో పూర్తిస్థాయి అత్యధిక నిధులను కేటాయించి పనులు త్వరితగతిన పూర్తగుటకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.పరిగిలో విద్యాభివృద్ధిలో భాగంగా1) ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలు కూడా మంజూరు చేసి శాశ్వత భవన నిర్మాణాలకు నిధులు కేటాయించగలరని కోరుతున్నాం.

2) గత ప్రభుత్వం మంజూరు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు పరిగిలో విద్యారణ్యపురి (తుంకుల గడ్డ)లో గతంలో కేటాయించిన స్థలంలో ఒకే క్యాంపస్లో ఉండునట్లు భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం

3) నియోజకవర్గంలోని ఏడు మండల కేంద్రాలలో గల హై స్కూల్స్ ని అధునాతన సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయుటకు నిధులు కేటాయించాలని కోరుతున్నాం

4) యువత ఉపాధి కల్పనలో భాగంగా ఉపాధి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని మరియు తెలంగాణ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం.5) ప్రతి మండల కేంద్రంలో బీసీలకు నవోదయ పాఠశాల స్థాయిలో గురుకుల పాఠశాల మరియు గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం.

6) పరిగి నియోజకవర్గంలో గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయుటకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం

7) క్రీడల అభివృద్ధి కొరకు నియోజకవర్గ కేంద్రంలో స్టేడియం నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం,ప్రజలకు అత్యుత్తమమైన వైద్యాన్ని అందించడానికి పరిగి మునిసిపాలిటీలో మరియు కుల్కచర్లలో 100 పడకల సూపర్ స్పెషాలిటీ మరియు ప్రసూతి ఆసుపత్రుల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరుతున్నాము.ప్రజలకు సుపరిపాలన అందించడంలో భాగంగా గతంలో పరిగి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన నూతన చౌడపూర్, మహమ్మదాబాద్ మండలాలలో శాశ్వత ప్రభుత్వ విద్యా, వైద్య, రక్షణ, పరిపాలనా భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం.అదేవిధంగా పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంతో పాటు నూతన మండలాల ఏర్పాటుకు అవకాశం ఉన్న కంకల్, దిర్సంపల్లి-దాదాపూర్, మరికల్, వెన్నచెడ్ నూతన మండలాల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాం. సమస్యల పరిష్కారానికి పరిగిలో 2015 లో శంకుస్థాపన చేసిన రైతు బజార్, 2022లో శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ల భవనాలను పూర్తి చేయుటకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసిన ఉద్యమకారులను ప్రతి మండలంలో ఉద్యమ కాలంలో పోలీస్ స్టేషన్లో ఎఫ్ ఐ ఆర్ ఉన్నా లేకపోయినా విచారించి కనీసం వంద మందికి తగ్గకుండా ఉద్యమకారులను గుర్తించి మండల కేంద్రంలో 250 గజాలలో తెలంగాణ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చుటకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కొడంగల్ నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న పరిగి నియోజకవర్గ అభివృద్ధికి కూడా కొడంగల్ నియోజకవర్గానికి కేటాయిస్తున్నట్లుగానే నిధులు కేటాయించి పరిగి నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతలను కూడా తీసుకోవాలని కోరుతున్నాం అని అన్నారు.

# కల్తీ పేరుతో కల్లు మండువలను మూసేస్తే సహించం: మధుయష్కీ గౌడ్




నాగర్ కర్నూల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ హాజరైన మంత్రి జూపల్లి, మధుయాష్కి గౌడ్, స్వామి గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, వంశీకృష్ణ ప్రజా గొంతుక /జులై 22/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కల్తీ పేరుతో కల్లు మండువ లపై దాడులు చేసి, అక్రమ కేసులు బనాయిస్తే సహించేది లేదని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కిగౌడ్ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ లో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీమంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ , ఎమ్మెల్యే లు కుచుకుల్ల రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, తదితరులతో కలిసి మధుయాష్కి గౌడ్ గారు విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మధుయాష్కీ గౌడ్, మాట్లాడుతూ... గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో కల్లు మండువాలు మూసేస్తే.. అధికార పార్టీలో ఎంపీగా ఉండి కూడా ఎదిరించి పోరాడని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా కల్తీ పేరుతో దాడులు చేసి గౌడ కులస్తులను ఇబ్బంది పెడితే అండగా నిలబడి పోరాడుతానని పేర్కొన్నారు. తాటి చెట్టు నుంచి కిందపడి ఎంతోమంది మరణించడం అంగవైకల్యానికి గురి కావడం బాధిస్తుందన్నారు. గీత కార్మికుల రక్షణ కోసం ఇటీవల తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'కాటమయ్య రక్షణ కవచం' పేరుతో సేఫ్టీ కిట్స్ ను అందజేసిందన్నారు. గీత కార్మికులు తమ పిల్లలను బాగా చదివించాలని సూచించారు. 350 ఏళ్ల కిందటనే సమాజంలో జరుగుతున్న అన్యాయాలు , దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి రాజ్యాధికారాన్ని సాధించిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. చాకలి, మంగలి, కుమ్మరి, వడ్రంగి, మైనారిటీ సోదరులతో జట్టు కట్టి.. 12,000 మంది గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి.. అనేక చిన్నకోటలను వశపరచుకొని, గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన పాపన్న గౌడ్ ది గొప్ప పోరాట స్ఫూర్తి అని పేర్కొన్నారు. తమ పాలనలో సామాజిక న్యాయాన్ని పాటించాడని వివరించారు. దేశంలో కులగణనను చేపట్టి, జనాభా దామాషా అనుగుణంగా వారికి అవకాశాలు కల్పించాలని, దేశ సంపదను పంచాలన్నదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభిమతమన్నారు. రాజకీయంగా నష్టం జరిగినా సామాజిక న్యాయం విషయంలో రాహుల్ గాంధీ వెనక్కు తగ్గరని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం యోచిస్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రతిపాదిస్తున్న సామాజిక న్యాయం దిశగా తెలంగాణలోనూ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని పేర్కొన్నారు. గౌడ కులస్తులకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉండి పని చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కూచుకుల్ల దామోదర్ రెడ్డి, గోరేటి వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుక మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 22



ప్రజా సమస్యల పై పార్లమెంట్ లో అలుపెరగని పోరాటం చేస్తున్న మహానేత ప్రజా గొంతుక మల్లికార్జున ఖర్గే అని మెదక్ పార్లమెంటు కంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదినాన్ని పురస్కరించుకొని బెంగళూరులోని ఆయన నివాసంలో మాజీ సీఎం వీరేంద్ర పాటిల్ కుమారుడు కైలాష్ణత్ పాటిల్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మాల బి నారాయణ్ రావు, కేపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజ్ గోపాల్ రెడ్డి గార్లతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలబడి పార్లమెంట్ లో కాంగ్రెస్ పక్షాన తన గొంతుక వినిపిస్తున్నడన్నారు. మతతత్వ రాజకీయాలను దీటుగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని కొనియాడారు. గాంధీ కుటుంబానికి అండగా నిలబడి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి గట్టి పోటీ ఇచ్చి మంచి ఫలితాలను రాబట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఖర్గే నాయకత్వంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలను సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు అనంతరం మాజీ సీఎం ధారాంసింగ్ కుమారులు జీవరాగి ఎమ్మెల్యే డి ఆర్ అజయ్ ధారాంసింగ్ మర్యాదపూర్వకంగా బేటీ అయ్యారు ఈ కార్యక్రమంలో శ్రీ శివ శరణప్ప కొబ్బల్, బీమన్న చిత్తపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్,సవారీ నర్సిములు ముదిరాజ్ చించొలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జనార్ధన్ ముదిరాజ్ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చించొలి, జగన్నాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీ రవీంద్ర నాటికర్, శ్రీ విజయ్ కుమార్ షాబాద్ ,శ్రీ.హెచ్ ములుగప్ప, వివిధ నియోజికవర్గల నుంచి దక్షిణ భారత కోలి సమాజ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :




పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డీఎం-హెచ్ ఓ కు వినతి పత్రం అందిస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులలో చాలా ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 ప్రకారం నిబంధనలు పాటించడం లేదని అనారోగ్యం కలిగి ఆసుపత్రికి వెళ్తే టెస్టుల పేరుతో వేల రూపాయలు దండుకుంటున్నారని తీరా చూస్తే ఆ టెస్టుల్లో ఆరోగ్య సమస్యలు ఉండటం లేదన్నారు అంతేకాకుండా జిల్లాలో చాలా ప్రైవేట్ ఆస్పత్రులలో ఆసుపత్రి బోర్డులపై పేర్లు ఉన్న డాక్టర్లు ఉండకుండా లోపల వైద్యం చేసే డాక్టర్లు వేరు అన్నారు అసలు వాళ్ళు ఎంబిబిఎస్ డాక్టర్ల లేక ఆర్ఎంపీ డాక్టర్ల అని అనుమానం కలుగుతుందన్నారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు సరైన సమయంలో అందించకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే డాక్టర్లే సొంత ప్రైవేట్ ఆస్పత్రులను ఏర్పాటు చేసుకొని సంపాదనే ధ్యేయంగా వారి ప్రైవేట్ ఆస్పత్రులపై దృష్టి సారిస్తున్నారు అన్నారు ప్రతి ప్రైవేట్ హాస్పిటల్స్ స్కానింగ్, ఇమేజింగ్ సెంటర్లు ,ల్యాబ్ డయాగ్నస్టిక్స్ సెంటర్లు తప్పకుండా తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ధరల పట్టికల బోర్డులను ప్రదర్శించాలని హాస్పిటల్లో డాక్టర్ల వివరా లను సిబ్బంది వివరాలను సేవల వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు ఆసుపత్రిలో తగిన ఫైర్ సేఫ్టీ నిబంధనలను,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సర్టిఫికెట్లు లేకుండానే చాలా ప్రైవేట్ ఆస్పత్రులను నిర్వహిస్తున్నారని ప్రైవేట్ ఆస్పత్రుల్లో క్వాలిఫైడ్ స్టాఫ్ నర్సులను కాకుండా తక్కువ జీతాలకు పనిచేసే సిబ్బందితో ఆసుపత్రులను నిర్వహిస్తున్నారని ప్రైవేట్ హాస్పటల్స్ ఇతర మెడికల్ షాపులతో ఒప్పందం కుదర్చుకొని రోగం లేకున్నా పేషెంట్లకు ఎక్కువ మందులు రాసి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు నిబంధనలు పాటించని ,రిజిస్టర్ అవని ప్రైవేట్ ఆస్పత్రులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు సిపెల్లి రవీందర్ ,ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్ ,సురేష్ మౌర్య జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

# ఉద్యోగాన్ని ఉద్యమంగా చేయండి ప్రిన్సిపల్ లచ్చయ్యను ఘనంగా సన్మానం



టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల / కళాశాల రుక్మాపూర్ నుండీ ఇటీవల బదిలీపై సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/ కళాశాల జమ్మికుంటకు వచ్చిన ప్రిన్సిపల్ లచ్చయ్య ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి , పూల బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు నుండి పిల్లలకు నాణ్యమైన విద్య అందమైన భోజనం, వైద్య సౌకర్యాలు, సదుపాయాలు , విద్యార్థుల క్రమశిక్షణ అందక వారి తల్లిదద్రులకు అష్ట కష్టాలు పడ్డారని తెలుపుతూ, అనేక అంశాలపై గంటపాటు సుదీర్ఘంగా చర్చించి తమ దృష్టికి వచ్చిన సమస్యలపై ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లారు,గతంలో సైనిక్ స్కూల్ రుక్మాపుర్ లో ప్రిన్సిపల్ గా చేసిన అపార అనుభవాన్ని విద్యార్థులకు అందించి ఆకాశమే హద్దుగా క్రమశిక్షణతో కూడిన నైపుణ్యాన్ని పెంపొందిస్తూ ఉన్నతంగా తీర్చిదిద్దాలని విద్యారుల తల్లిదండ్రుల కళలను సాకారం చేసే విదంగా చేయాలని కోరారు.విద్యార్థులు ప్రహరీ గోడ నుండి పారిపోతున్నారని తమ దృష్టికి ప్రిన్సిపల్ తీసుక రాగ వెంటనే స్కూల్ / కాలేజీ భవన యజమాని ప్రతాపరెడ్డిని తక్షణమే పిలిపించి పెన్సింగ్ వేయాలని విజ్ఞప్తి చేయగా తక్షణమే సానుకూలంగా స్పందించి విద్యార్థులకు కావలసినవన్నీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ. జి. పి. ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ దార మదు, జిల్లా నాయకులు కుమ్మరి రమేష్, దాసారపు శ్రీనివాస్, ఎలాగందుల రత్నాకర్, వాసాల కుమార్, పి ఈ టీ లు సుమన్, రాజేందర్ లు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ మండల అధ్యక్ష బరిలో మర్రి దేవరాజు



ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 5 నుంచి అక్టోబర్ 5 వరకు ఆన్లైన్ ద్వారా నిర్వహించే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా కాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైతం తమ పరిధిలోని యువకులను ప్రోత్సహించి ఆన్లైన్ ద్వారా తనకు ఓటు వేయించి అత్యధిక మెజార్టీ వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అదేవిధంగా వచ్చే నెల 5 నుంచి ప్రారంభమయ్యే ప్రచారంలో హుస్నాబాద్ నియోజకవర్గ భీమాదేవరపల్లి పరిధిలోని యువతి,యువకులు తనకు మద్దతుగా నిలవాలని కోరుతున్నారు.

## పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణకి బయలుదేరిన వెల్దండ మండల గౌడ సంఘం నాయకులు



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి

మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతాన్ని 30 సంవత్సరాలు పరిపాలించిన వీరాధివీరుడు రాజరికం ఎవ్వరి సత్తు కాదని నిరూపించిన బహుజన వీరుడు దళిత బహుజనులకు రాజ్యాధికార పౌరసత్వాన్ని ఇచ్చిన గౌడుల ముద్దుబిడ్డ లండన్ విక్టోరియా ఆల్బర్ట్ మ్యూజియం లో శాశ్వత శిలాశాసనంగా నిలిచిన చక్రవర్తి వరంగల్, భవనగిరి ,గోల్కొండ కోటలను జయించిన రారాజు తెలంగాణ గడ్డపై ఉద్భవించిన మొట్టమొదటి విప్లవ నేత మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వెల్దండ మండల ప్రధాన కార్యదర్శి మట్ట విష్ణు గౌడ్ వెల్దండ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ,కంటోన్ పల్లి గ్రామ అధ్యక్షుడు జంగయ్య గౌడ్ . రఘు గౌడు, తిరుపతి గౌడ్, రాఘవేందర్ గౌడ్, నాగరాజు గౌడ్, మల్లేష్ గౌడ్, నాగార్జున గౌడ్, శ్రీను గౌడ్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గోపాల్ పేట బ్యాంకుల్లో రైతుల రుణమాఫీ వివరాలు తెలుసుకున్న చిన్నారెడ్డి



గోపాల్ పేట:- మండల కేంద్రం లోని ఎ.పీ.జి.వి.బి ఎస్.బి.ఐ బ్యాంకు మేనేజర్లతో రైతుల రుణమాఫీ వివరాలు అడిగి తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఎ.పీ.జీ.వి.బి బ్యాంకు లో 2665 రైతుల అకౌంట్స్ 1 లక్ష వరకు 14.98 కోట్ల రూపాయలు రుణమాపీ కావడం జరిగింది ఎస్.బి. ఐ బ్యాంకులో లక్ష వరకు రైతుల 18 అకౌంట్స్ లో 12.73 లక్షలు రుణమాపీ కావడం జరిగింది అని తెలియచేసారు చిన్నారెడ్డి గారు రైతులతో మాట్లాడుతూ రుణమాపీ గురించి అడగడం జరిగింది వారు కొన్ని సందేహాలను తెలియజేశారు చిన్నారెడ్డి సంబంధించిన అధికారులను కలిసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి నాగేందర్ గౌడ్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి దసరాజల భాస్కర్ సహాదేవుడు కృపాకర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి గడ్డం వినోద్ ప్రవీణ్ మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## కబ్జాకు గురి అవుతున్న పోచమ్మ గుడి ప్రాంగణం...



ప్రజా గొంతుక న్యూస్/ మల్లంపేట్ / తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెళ్లిమెల్లి సురేష్..

దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట గ్రామంలో పోచమ్మ తల్లి గుడి ఆవరణ స్థలం కబ్జాకు గురి అవుతుంది. టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్, తదితర చిరు వ్యాపారాలు చేస్తూ ఇష్టారాజ్యంగా గుడి స్థలంలో తమ స్వంత వాహనాలు కార్లు బైకులు మరియు స్కూల్ బస్సులతో సహా పార్కింగ్ చేస్తూ ఎవరైనా అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారు.గుడికి వచ్చిన భక్తులకు సౌకర్యంగా మారుతుంది.వచ్చే ఆదివారం మల్లంపేట్ పోచమ్మ తల్లి అమ్మవారు బోనాల పండుగ ఉండడంవల్ల భక్తులు ఇంకా ఇబ్బందులు గురి అవుతారని ఈ విషయంపై దుండిగల్ మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా దుండిగల్ మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తూ ఉండడం గమనార్హం. ఇకనైనా మున్సిపల్ అధికారులు పట్టించుకోని గుడి స్థలం ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని అధికారులను స్థానికులు ప్రాధేయ పడుతున్నారు.



## భద్రాచలం ఏరియా హాస్పటల్లో బదిలీలు నిలుపుదల చేయాలి



సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో ఉద్యోగుల బదిలీలను నిలుపుదల చేసి, దుమ్ముగూడెం ప్రభుత్వ వైద్యశాలలో అదనపు డాక్టర్ ను కేటాయించాలని సిపిఎం దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలో విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున డివిజన్ వ్యాప్తంగా హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సోమవారం ములకపాడు యలమంచిలి సీతారామయ్య భవన్లో యలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో అన్ని గ్రామాలలో దోమల మందు బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు, అదేవిధంగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో జరుగుతున్న ఆస్పటల్ డాక్టర్స్ బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని ఇది ఏజెన్సీ ప్రాంతం వర్షాలు వలన గోదారులు వచ్చి అనేక రోగాలు బారిన పడే అవకాశాలు ఉన్నాయని ఈ ఏజెన్సీ ప్రాంతంలో అర్థం చేసుకునేటటువంటి డాక్టర్స్ లేకపోతే అనేక ఇబ్బందులకు గురయ్యేటటువంటి పరిస్థితి ఉంటుందని ప్రభుత్వానికి అధికారులకు సూచన చేశారు, దుమ్ముగూడెం మండలంలో ములకపాడు ఆస్పటల్ లో ఒకరే డాక్టర్ ఉండడం వలన వచ్చిన పేషెంట్లు డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలు వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అందుకనే ఆదనపు డాక్టర్ ని ఆ ఇతర స్టాప్ సిబ్బంది కూడా కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా గోదావరి ముంపు ప్రాంతాలకు పునర్వాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొమరం చంటి,సరియం నాగేశ్వరరావు, మడకం మహేంద్ర నాథ్, సుబ్బారావు, సోంది సత్తిబాబు, రామమ్మ , విజయ తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి



.

నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చల్లూరి వసంత భర్త పేరు రమేష్ వయసు 45 సంవత్సరాలు ,కులము ఎస్సీ మాదిగ , గ్రామము గట్ల నర్సింగాపూర్ రాసి ఇచ్చినది ఏమనగా నా యొక్క భర్త యగు చెల్లూరి రమేష్ తండ్రి పేరు ఎల్లయ్య వయసు 52 సంవత్సరాలు, కులము ఎస్సీ మాదిగ ,వృత్తి సెక్యూరిటీ గార్డ్ ,గ్రామము గట్ల నర్సింగాపూర్ అను అతడు దాదాపు 18 నెలల నుండి హసన్పర్తి శివారులో ఉన్న ఎస్సార్ యూనివర్సిటీ కాలేజీలో సెక్యూరిటీ గార్డు గా పనిచేయుచున్నాడు . నా భర్త చల్లూరు రమేష్ అను అతడు ఈరోజు అనగా తేదీ 22 /07/ 20 24 రోజున ఉదయం అందాజా ఐదున్నర గంటలకు %టా=% కాలేజీలో సెక్యూరిటీ గార్డ్ డ్యూటీ నిమిత్తం మా ఇంటి నుండి తన మోటార్ సైకిల్ %టూ 03 జుశ% 2899 నంబర్ గల హీరో హెచ్ఎఫ్ డీలక్స్ పై ఎస్సార్ కాలేజీకి వెళ్ళినాడు . తిరిగి ఇంటి వద్ద పని ఉండగా నా భర్త తన మోటార్ సైకిల్ పై ఒక్కడే నడుపుకుంటూ ఎస్ఆర్ కాలేజీ నుండి గట్ట నర్సింగాపూర్ మా ఇంటికి తిరిగి వస్తుండగా ఇంద్రానగర్ దాటిన తర్వాత కొత్తపల్లి శివారులో టీ స్టాల్ దగ్గర లోకి వచ్చేసరికి పదిన్నర గంటల సమయంలో నా భర్త నడుపుతున్న మోటార్ సైకిల్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ తో సహా రోడ్డు మీద పడగా నా భర్తకు ఎడమ భుజంకు , గద్వకు, ఎడమవైపు నొదటి భాగంలో దెబ్బలు తగిలి రక్త గాయాలు అయి అక్కడికక్కడే నా భర్త చనిపోయినాడు. భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి ముల్కనూర్ ఎస్సై దర్యాప్తు ప్రారంభించరు

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన



యెన్నం హాస్పిటల్స్ అధినేత డా.హరికాంత్ రెడ్డి గారులి
కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

నిరుపేదలకు బాసటగా నిలుస్తూ నిస్వార్థంగా సేవలు చేస్తున్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి సేవలు అభినందనీయం వెల్దండ %కూ౦=% ఫంక్షన్ హాల్ నందు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన యెన్నం హాస్పిటల్స్ అధినేత డా.హరికాంత్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు అభినందనీయం అని, ఈనెల 27వ తేది వరకు ఈ కంటి వైద్య శిభిరం కొనసాగుతుంది అని,నియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరు ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని,ఐక్యత ఫౌండేషన్ సేవలు ఇంకా ముందు ముందు మరిన్ని గొప్ప కార్యక్రమాలతో ముందుకు సాగాలనిబి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి సేవలు అభినందనీయం అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి గారితో పాటు.ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,మల్లయ్య,రమేష్ నాయక్,కొండల్,గణేష్,హస్సన్,రఘు,శ్రీపతి,శేఖర్,శ్రీను,కళ్యాణ్,మహేష్, రాహుల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో తలెత్తిన సమస్యలపై చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు వినతి



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

గత మూడు రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గం లో ఏడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో నియోజకవర్గంలో పలు సమస్యలు ఉత్పన్నమయ్యాయి అని వాటిని వెంటనే పరిష్కరించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీణవంక మండలం మామిడాలపల్లి ఆమ్లెట్ గ్రామమైన గొల్లపల్లిలోని బ్రిడ్జ్ పూర్తిగా పాడైపోయిందని, దీంతో రాకపోకలు కూడా నిలిచిపోయాయని వెంటనే దాన్ని మరమ్మత్తులు నిర్వహించాలని కోరారు. మాచన పెల్లి గ్రామంలో ఊరుకుంట చెరువు తెగిపోయే ప్రమాదం ఉందని, చెరువు అవతల 1000 ఎకరాల భూమి ఉంటుందని వెంటనే మరమ్మత్తులు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అలాగే పెద్ద పాపాయిపల్లి ఎల్లమ్మ చెరువు, చెల్పూర్ చిన్న చెరువులను సైతం నీరు ఎక్కువ పోతుందని కట్టతెగే ప్రమాదం ఉందని వెంటనే వీటన్నిటి పనులు పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. హుజురాబాద్ లోని బూడిద జంగాల కాలనీతో పాటు నియోజకవర్గంలోని చాలా కాలనీ వాసుల ఇండ్లలోకి నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే వర్షాకాలంలో ఏర్పడే సీజనల్ వ్యాధుల పట్ల కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో తగిన సిబ్బందితో అన్ని రకాల సదుపాయాలతో పాటు రోగాలకు సరిపడే మందులు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.

## ఆకస్మికంగా పర్యటించి బాధితులను ఓదార్చిన వోడితల ప్రణవ్



వర్ష బీభత్సానికి నీటి వరదల్లో చిక్కుకున్న బుడగ జంగాల కాలనీ
మంత్రి పొన్నం ప్రభాకర్ గారి సహకారంతో అన్ని సదుపాయాలు కల్పిస్తా
వరద బాధితులకు ప్రణవ్ భరోసా
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజురాబాద్ పట్టణంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని 23వ వార్డు పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయింది. ఈ కాలనీలో దాదాపు 300 మంది బుడగ జంగాల ప్రజలు... పిల్లాపాపలతో గుడిసెలు వేసుకుని అనేక సంవత్సరాల నుండి నిరుపేద జీవితాలను గడుపుతున్నారు. నిన్న మొన్నటి భారీ వర్షాల వల్ల అనేక గుడిసెలపై గల తాత్కాలిక పైకప్పులు కొట్టుకుపోగా... దాదాపు మొత్తం గుడిసెలు సగం నీటిలో కూరుకుపోవడంతో వస్తువులు... దుస్తులు... పక్క బట్టలు.. రేషన్ బియ్యం... ఇతర సరుకులు నీట మునిగిపోవడంతో వారు వీధుల పాలయ్యారు. ఏ ఒక్కరూ స్పందించకపోవడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఒక విధంగా చెప్పాలంటే ఈ బుడగ జంగాల కాలనీ మొత్తం ఒక చిన్న పాటి చెరువులా తయారైంది. సోమవారం రోజున కాంగ్రెస్ నేత ప్రణవ్ ప్రత్యేకంగా బుడగ జంగాల కాలనీలో పర్యటించి ప్రతి ఇంటిని పరిశీలించారు.. అలాగే ప్రతి కుటుంబాన్ని పలకరించి జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 23వ వార్డు బుడగజంగాలు వోడితల ప్రణవ్ మాట్లాడుతూ తాము వర్షాలు వచ్చినప్పుడల్లా ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నామని... తమకు స్వంత గృహాలు లేవని... రోడ్లు డ్రైనేజీలు కూడా లేవని... కూలి నాలి చేసుకుంటూ పిల్లాపాపలతో నిరుపేద జీవితాలను గడుపుతున్నట్లు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఇదంతా విని చెలించిపోయిన ప్రణవ్ బాబు తాను తప్పకుండా మీ వార్డు సమస్యలను తక్షణమే జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్తానని... వారి ద్వారా ప్రభుత్వం దృష్టి కూడా మీ సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం శాయా శక్తుల కృషి చేస్తానని బుడిగ జంగాలకు ఈ సందర్భంగా ప్రణవ్ హామీ ఇచ్చారు. కాగా బుడగ జంగాల కాలనీలో అక్కడి బాధితుల సమక్షంలోనే హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కు ప్రణవ్ ఫోన్ చేసి తక్షణమే 23వ వార్డులో పర్యటించి ఇప్పటికిప్పుడు తీసుకోవలసిన చర్యలను తీసుకోవాలని... అలాగే వారికి సంబంధించిన సమస్యలను పూర్తిగా తెలుసుకొని ఒక నివేదికను తయారు చేయాలని కోరారు. రోడ్లు డ్రైనేజీ విషయంలో ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని ప్రణవ్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ పర్యటనలో ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను విమర్శిస్తే సహించేది లేదు



ప్రజా గొంతుక/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/రాజాపేట

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత కు లేదని రాజపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజ నరేష్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కనిపియ్యని ప్రజలపై నేడు లేని ప్రేమ చూపిస్తుందని హెద్దేవా చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది అభివృద్ధిని గాలికి వదిలేసి నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతుంది అన్నారు. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తున్న ఐలయ్యను విమర్శిస్తున్న ఆమె రెండుసార్లు ఆలేరు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏం అభివృద్ధి చేసిందో చూపించాలని ప్రశ్నించారు.? మహిళా గవర్నర్ ను దుర్భాషలాడినప్పుడు సాటి మహిళగా మాట కూడా మాట్లాడబోతివి అని అన్నారు. రాష్ట్రంలో దొరల పాలనకి విముక్తి కలిగించి ప్రజాపాలనవైపు నడిపిస్తూ ప్రజాసంక్షేమం కోసం 6 గ్యారంటీలను అమలు పరుస్తూ సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్న మా నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు.

## హరీష్ రావు.. ప్రభుత్వం మీద ఆరోపణలు మానుకో



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు పై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మీద ఆరోపణలు మానుకోవాలని సూచించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీద నోరు పారేసుకోకు అని ఆమె అన్నారు.కాళేశ్వరంలో లక్ష కోట్లు సముద్రం పాలు చేసిన ఘనత బీఆర్ఎస్?ది అని దుయ్యబట్టారు. సన్నాయి నొక్కులు నొక్కడం మానుకో హరీష్ రావు అని విమర్శించారు. మేడిగడ్డలో కుంగిన బ్లాకులు మీరు ఎందుకు రిపేర్ చేయలేదని ప్రశ్నించారు. హరీష్ స్థాయి తగ్గించుకుంటున్నాడని మండిపడ్డారు.కుంగిన ప్రాజెక్టు, పిల్లర్ల గురించి ఎన్నడూ మాట్లాడని కేటీఆర్.. హరీష్ లు ఇప్పుడు మాట్లాడుతున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి పేర్కొన్నారు. ఆరడుగుల హరీష్?కి మెదడు తలలో ఉందా.. మోకాలులోకి వచ్చిందా..? తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఎన్.డి.ఎస్.ఎ ఓ వైపు హెచ్చరిస్తుంటే.. మళ్ళీ తమపై ఆరోపణలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. వారం రోజుల్లో 73 టీఎంసీల నీళ్లు సముద్రం పాలైంది.. దీని పాపం మీది కాదా..! అని అన్నారు.నేటి నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి.. దమ్ముంటే అక్కడికి వచ్చి మాట్లాడండని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు రైతులను ఎలా మోసం చేశారు.. సబ్సిడీలు ఎలా రద్దు చేశారు అనేది చర్చ చేద్దామన్నారు. గవర్నర్ వ్యవస్థ అంటేనే గౌరవం లేని మీరు గవర్నర్ నీ కలిశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి తెలిపారు.

## దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా భద్రాద్రి జిల్లా కొత్తగూడెం అశ్వాపురం మండలంలోని బట్ట మల్లయ్య గుంపు గ్రామాల్లో బోనాల జాతర దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగరంగ వైభోగంగా జరిగింది. బట్ట మల్లయ్య గుంపు గ్రామం నుండే కాకుండా ఇతర చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.బోనాల ఉత్సవాన్ని కన్నులారా తిలకించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే ఆషాడమాస బోనాలను బట్ట మల్లయ్య గుంపులో ప్రారంభించడం ఆనందంగా ఉందని,ఆషాడం అంటేనే బోనాల సీజన్ అని పల్లెల్లో అయితే ఇంటింటా పండుగే అని గంగమ్మ, పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ బోనాలతో పల్లె,పట్నం అనే తేడాలేకుండా ప్రతి గ్రామంలో ప్రతి చోటా బోనాల ఉత్సవాలు నిర్వహించుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బట్ట మల్లయ్య గుంపులో బోనాల జాతరలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామ పెద్దలు ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారుల సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చౌటుప్పల్ శాఖ ఖాతాదారుల సమావేశం 22.7.2024న సాయంత్రం నాలుగు గంటలకు శాఖ కార్యాలయంలో ప్రారంభమైనది. ఈ సమావేశానికి హాజరైన సంస్థ ఎండి కె వెంకటసుబ్బయ్య విచ్చేశారు.కే వెంకటసుబ్బయ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ మన సంస్థ దేశంలో రాష్ట్రాలలో 42 శాఖలతో ఏడాది మార్చి నాటికి 4,000 కోట్ల వ్యాపారం చేసిందని తెలిపారు చౌటుప్పల్ శాఖ 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలో మన సంస్థ 78 కోట్ల లాభాలతో సంస్థ ఉన్నది అని తెలిపారు 18 శాతం డివిజన్ చెల్లించడం సేవింగ్స్ ఖాతాలోకి 65 శాతం డిపాజిట్ పై 9 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని తెలిపారు. ఇతర సహకార బ్యాంకులతో పోలిస్తే ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో తమ సంస్థ ముందు వరుసలో ఉంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక మేనేజర్ జే పూర్ణయ్య ఇతర సిబ్బంది సిహెచ్ రాహుల్ కే కౌశిక్ బి లక్ష్మణ్ కే కృష్ణ పి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేసిన అధికారులు బదిలీపై వెళ్తుంటే ఎవరికైనా బాధే



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల్లో బదిలా ప్రక్రియలో భాగంగా నెక్కొండ తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ రఘు, టైపిస్ట్ సుధాకర్లు బదిలీపై వెళ్తున్న క్రమంలో తాసిల్దార్ రాజకుమార్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఇరువురిని సన్మానించారు ఈ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసిల్దార్ రాజకుమార్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి నెక్కొండ మండల ప్రజల మనసును గెలుచుకున్న రఘు సుధాకర్ బదిలీ బాధాకరమే కానీ ఉద్యోగులకు బదిలీ సహజం అని ఆయన అన్నారు రఘు సుధాకర్ ల పదవి కాలంలో నెక్కొండలో ఎవరైనా ఏమైనా ఇబ్బంది పెడితే పెద్ద మనసుతో క్షమించాలని డీలర్ల సంఘం అధ్యక్షులు గోరంట్ల వెంకటనారాయణ అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రవి రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్ కార్యాలయ సిబ్బంది ఒగ్గుల సుధాకర్, లాక సూరయ్య, వీరలక్ష్మి, నవీన, సురేందర్, రేషన్ షాప్ డీలర్లు నరసింహారెడ్డి, సంతోష్, రవి, వెంకటనారాయణ, వాగ్యనాయక్, తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం లో...



సూపెరింటెండింగ్ ఇంజనీర్
బొంకూరి సుదర్శన్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి సర్కిల్ లో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణి వివిధ సంబంధిత ఆఫీస్ ల లో ఏ ఈ,సెక్షన్ ఆఫీస్,ఏ డి ఈ,సబడివిజన్ ఆఫీస్,డి ఈ,డివిజన్ ఆఫీస్ ల లో ఉదయం 10,గం నుంచి మధ్యాహ్నం 1,గం వరకు, మరియు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం నందు 3,గం నుంచి 5,గం వరకు నిర్వహించారని,సోమవారం విద్యుత్ ప్రజావాణి లో మూడు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని గోదావరిఖని నుంచి 1,బసంతనగర్ సెక్షన్ నుంచి కరెంటు బిల్ లో పేరు మార్పు కొరకు మరియు,పెద్దపల్లి టౌన్ తిలక్ నగర్ నుంచి లోడ్ రేషన్ తదితర సమస్యల దరఖాస్తులు ,ప్రజావాణి ఆన్లైన్ లో నమోదు చేయటం జరుగుతుందనిఇప్పటి వరకు మొత్తం ప్రజావాణి లో నమోదైన దరఖాస్తులు 62 కాగా 58 సమస్యలు పరిష్కరింపబడినవి, మిగతా సమస్యలను త్వరిత గతిలో చేయుటకు ప్రయత్నిస్తున్నాము.అని బొంకూరి సుదర్శన్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ టి జి ఎన్ పి డి సి ఎల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించిన పోరెడ్డి మల్లారెడ్డి

లింగాలఘణపురం/ప్రజాగొంతుకన్యూస్



మండలంలోని గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన ఎండీ ఉస్సేన్ పెద్ద కుమారుడు అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం పోరెడ్డి మల్లారెడ్డి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కత్తుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓర్రే ఐలయ్య, గ్రామ ఉపాధ్యక్షులు గువ్వల రామ్ నర్సయ్య ,యూత్ అధ్యక్షులు అనిల్ యాదవ్,ఓర్రే బాలరాజు యాదవ్, పిట్టల ఉప్పలయ్య ,నక్క జాని, సంగీ ఐలయ్య,చిలుకూరి మల్లారెడ్డి, కొండేటి రాంరెడ్డి,బింగి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో నాగారం మున్సిపాలిటీ ఒకటో వార్డు

అధికారుల నిర్లక్ష్యమా, ప్రజల పట్ల చిన్న చూపా

ప్రజాగొంతుక న్యూస్ నాగారం



మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ ఒకటో వార్డులో రోజు రోజుకి కాలనీ సమస్యలు పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు... అసలు ఏమైంది నాగారం మున్సిపాలిటీ ఒకటో వాడికి... ఒకవైపు గుంతలతో నిండిపోయిన రోడ్లు, విద్యుత్ సమస్య రోజంతా వెలుగు, డ్రైనేజీ వ్యవస్థ రహదారి అంతా మురికినీరు, మరోవైపు కుక్కల బెడద, కాలనీ రోడ్లు చెత్తలమయం, దీనికి పరిష్కారం చేసే నాధుడే లేడా... కాలనీ వాసులు వివరాలు ప్రకారం నాగారం మున్సిపాలిటీ ఒకటో వార్డు రాయల్ ఫోర్ట్ అసోసియేషన్ కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, రోడ్లు గుంతల మయం కావడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని, పలుసార్లు మున్సిపాలిటీ చైర్మన్, కమిషనర్కి అలాగే స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి మార్పు కనిపించకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, అసలు మున్సిపాలిటీలో నిధులు కేటాయింపులో ఒకటో వార్డు అభివృద్ధి పనులకు కేటాయించరా అంటూ కాలనీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు, కాలనీ వాసుల సమస్యలకు అధికారులు ఎందుకు స్పందించడంలేదో అర్థమవ్వట్లేదని కాలనీవాసులు వాపోతున్నారు, ఒకటో వార్డులో కనీసం 500 పైగా ఇండ్లు ఉన్న ఎటువంటి డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు అభివృద్ధి పనులు లేకపోవడంతో కాలనీవాసులు నిస్సహపడుతున్నారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అంటూ ఓట్లు వేసి కొత్త ప్రభుత్వాన్ని ఎంచుకున్న ఎటువంటి మార్పు లేకపోవడంతో ప్రజల్లో నిస్పహ ప్రభుత్వం అని ముద్ర పడిపోతుంది. ఇది అలాగా ఉండగా కొంతమంది ప్రజాపాలనలో పెట్టుకునే దరఖాస్తుల్లో విద్యుత్ బిల్లులు మీద ఎటువంటి రాయితీ కనిపించకపోవడంతో పలుసార్లు మున్సిపాలిటీ కార్యాలయం చుట్టూ అలాగే విద్యుత్ కార్యాలయంలో తమ మొరను వినిపిస్తున్న ఎటువంటి స్పందన లేకపోవడంతో ప్రభుత్వం ఇచ్చిన హామీల మీద కూడా ప్రజలకు నమ్మకం లేకుండా పోయిందని తెలియజేస్తున్నారు, ప్రభుత్వం ఏర్పడి కొన్ని నెలలు దాటినా కూడా మున్సిపాలిటీలో ఎటువంటి మార్పు చెందకపోవడంతో ప్రభుత్వం మీద నమ్మకం పోతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా నాగారం మున్సిపాలిటీ ఒకటో వార్డు రాయల్ పోర్ట్ అసోసియేషన్ కాలనీ అలాగే కృష్ణారెడ్డి కాలనీలో సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కరెంటు సమస్య, కుక్కల బెడద, పరిశుభ్రతను మున్సిపల్ అధికారులు పూర్తిగా పరీక్షించి ప్రజలకు న్యాయం కలిగించేలా పనులు చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా అభివృద్ధి పనులు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. మరలా ఇటువంటి సమస్యలు పునరవితం అయితే ఈ సమస్యలపై కానీవాసులు కలిసికట్టుగా పోరాటం చేస్తామని, రోడ్లమీద ధర్నా నిర్వహిస్తామని, అవసరమైతే కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## వర్షాలు, వరదలు తగ్గేవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి: రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క

# ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.





ములుగు జులై 22: జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వర్షాలు, వరదలు తగ్గే వరకు అధికారులు ప్రజలకు అందు బాటులో ఉండాలని, లోతట్టు గ్రామ ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ– శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. జిల్లాలో ఎలాంటి విపత్తు ఎదురైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, గోదావరి పర్యటక ప్రాంతాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ డాక్టర్ శబరిష్ లతో కలిసి మంత్రి సీతక్క ములుగు మండలం లోని రాళ్ళ వాగు, మెడివాగు, గోవిందరావు పేట మండలం లోని దయ్యాల వాగు, గుండ్ల వాగు, తాడ్వాయి మండలం లోని, నార్లాపూర్ చింతల క్రాస్ జంపన్న వాగు, వాజేడు మండలం లోని పూసుర్ బిడ్జీ వరద ప్రవాహాన్ని పర్శిలించి అధికారులకు తగు సూచనలు చేశారు.నగర్, వెంగ్లాపూర్గ్రామస్తులను కలసి వరదతొ అప్రమత్త ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కొట్టుకపోయిన బ్రిడ్జిల వద్ద రవాణా వ్యవస్థను కొనసాగించడానికి తాత్కాలిక మరమ్మతులు చేసి పునరుద్ధ రించాలని, ఉధృతంగా ప్రవ హిస్తున్న వాగులు, వంకల వద్దకు ప్రజలు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపలు పట్టడానికి చెరువులు సరస్సులోకి వెళ్లకుండా చూడాలని, రోడ్లపై నీటి ప్రవాహం అధికంగా ఉన్న పక్షంలో రవాణా నిలిపివేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. భారీ వర్షాల కారణంగా ఏ గ్రామమైన జలదిగ్బంధంలో ఉండిపోయిన సందర్భం వస్తే ఆ గ్రామ ప్రజలను తక్షణమే సురక్ష ప్రాంతాలకు తరలించడానికి అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సేవలు వినియోగించుకోవడానికి చొరవ చూపాలని అన్నారు. జిల్లాలోని జలపాతాల వద్ద నీటిలో దిగకుండా కట్టుదిట్టం చేయడమే కాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఏటూరు నాగారం లోని ఐటీడీఏ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు ఆపద సమయంలో ఆ నెంబర్లకు ఫోన్ చేసి తెలియ జేయాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకి రాకూడదని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామని, వచ్చే వర్షాకాలంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని, దొడ్ల కొండాయి జంపన్న వాగు పై 9.30 కోట్ల తొ నూతన వంతెన, ఐదు కోట్ల రూపాయలతో బొగ్గుల వాగు పై నూతన వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎన్నికల కోడ్ కారణంగా పనులలో జ్యాప్యం కలిగిందని మంత్రి పేర్కొన్నారు. గతం లో జంపన్న వాగు వరద ఉధృతి పెరగడంతో లో లెవెల్ వంతెన పై వరదనీరు చేయడంతో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని త్వరలోనే దీర్ఘకాలికంగా సమస్యలను పరిష్కరించడం కోసం హై లెవెల్ వంతెనకు ప్రతిపాదనలు పంపించామని, వచ్చే జాతర వరకు హై లెవెల్ వంతల నిర్మాణం పూర్తవు తుందని తెలిపారు.సమ్మక్క సారమ్మ దీవెనలతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నా మని , అధికార యంత్రాంగం వంతెనలు ఉన్నచోట ఒక ప్రత్యేక అధికారిని. కేటాయిస్తున్నామని వారి ద్వారా వాగుల ఉధృతి వెంట వెంటనే సమాచారం తెలుసు కునే అవకాశం ఉంటుందని, గుండ్ల వాగు నుంచి జంపన్న వాగు వరద ఉధృతిని అధి కారులు నిరంతరం పర్యవేక్షి స్తారని , వరద ఉధృతి ప్రవాహం దాని ప్రభావం ఏ మేరకు ఉంటుందని దానిద్వారా ఎన్ని గ్రామాలకు ఇబ్బందులు ఎదురవుతాయని ముందుగానే తెలుసుకునే అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలు పునరావాస కేంద్రాలలో ఉన్నారని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో ఇబ్బందులు ఉన్నప్పటికీ వచ్చే వర్షాకాలం నాటికి వాటిని అధిగమిస్తా మని , గోదావరి కరకట్ట నిర్మాణం నూతన టెక్నాలజీతో నిర్మిస్తున్నామని , త్వరలో మంగపేట మండల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని , ములుగు జిల్లాకు అనుకూల పరిస్థితులతో పాటు ప్రతికూల పరిస్థితులు ఉన్నాయని , ఒకవైపు జంపన్న వాగు , గోదావరి నది వరద ఉధృతి జిల్లాపై ప్రభావం చూపిస్తుందని గోదావరి నది వరద పెరగడంతో వరద నీరు జంపన్న వాగులోకి చేరుతుందని , మరోవైపు జంపన్న వాగు వరద ఉధృతి పెరగడంతో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉంటుందని ,2022 సంవత్స రంలో గోదావరి నది వరద, 2023 లో జంపన్న వాగు వరదలు వచ్చాయని , గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులను అప్రమత్తం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో గోదావరి నది వరదతో అదే విధంగా జంపన్నవాగు వరద ప్రవాహంతో పరిసర ప్రాంతాలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, గతంలో జరిగిన సంఘట నలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఉద్దేశంతో జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో ప్రత్యేకంగా ఒక అధికార బృందాన్ని ఏర్పాటు చేశామని, జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో రెస్పాన్స్ ఫోర్స్ , ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రతి రెండు గంటలకు జంపన్న వాగు వరద ఉధృతి లెవెల్స్ పర్యవేక్షించడం జరుగు తుందని, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని, ఆగస్టు 31 తేదీ అధికార యంత్రాంగం ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాలలో ప్రజలను ఎత్తు ప్రదేశాలకు తరలించడం , వారికి రెండు మాసాలకు అవసరమయ్యే రేషన్ తో ఇతర సామాగ్రిని పంపించడం జరిగిందని , వైద్య సదుపా యాలు కల్పించడం జరిగిందని , ములుగు జిల్లా వ్యాప్తంగా 170 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఇంజనీరింగ్ అధి కారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 25 లక్షల తో ఓపెన్ షెడ్ కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేసిన...

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలో 25 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టీ నిధులతో ఓపెన్ షెడ్ టు జనరల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ,, మండల కేంద్రంలో ప్రజల అవసరాల నిమిత్తం ఓపెన్ షేర్ తో పాటు కమ్యూనిటీ భవనంలో గ్రామ ప్రజలకు నిరుపేదలకు అందుబాటులోకి వచ్చే విధంగా వివాహాది శుభకార్యాలకు వినియోగించుకునే సౌలభం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నిత్యం జనాభా పెరుగుతున్న దృష్ట్యా కాలనీలలో శుభకార్యాలు చేసుకునేందుకు ఇబ్బందికరంగా మారుతోందని ఓపెన్ కమ్యూనిటీ హాళ్లలో శుభకార్యాలకు అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే త్వరలోనే సుల్తానాపూర్ పాఠశాల నుండి ఎలిగేడు మండల కేంద్రం వరకు రెండున్నర కిలోమీటర్ల దూరం బీటీ రోడ్డును ఐదు కోట్ల రూపాయలతో త్వరలోనే పూర్తి చేస్తామని గతంలో 8 కిలోమీటర్ల దూరం ఉన్న రోడ్డు అయిదున్నర కిలోమీటర్ల దూరంకు రోడ్డు నిర్మాణం పూర్తయిందని మిగతా రెండున్నర కిలోమీటర్ల రోడ్డును త్వరలోనే పూర్తి చేపడతామని అన్నారు సుగుంపల్లి నుండి నారాయణపూర్ మీదుగా రేకల్దేవ్ పల్లి శివాలయం వరకు వచ్చి ఆగిన రోడ్డును ముప్పిరి తోట దూళికట్ట వరకు 25 కోట్ల రూపాయలతో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అలాగే మండలంలోని అన్ని రహదారులను బడ్జెట్ సమావేశాల అనంతరం త్వరలోనే పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఒకటి రెండు రోడ్లను వేసి గొప్పలు చెప్పుకుంటుందని అలా కాకుండా త్వరలోనే ఎలిగాడు నర్సాపూర్ మీదుగా సుల్తానాబాద్ కు నరసాపూర్ నుండి రాకలదేపల్లి వరకు అలాగే మండలంలో ఎక్కడ రోడ్లు అవసరం ఉన్న వాటిని రానున్న నాలుగున్నర సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతోపాటు మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేందుకు నిధులు వెచ్చించి అద్భుతంగా మరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి :: రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 22: మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.సోమవారం వాజేడు మండలం, చీకుపల్లి గ్రామంలోని బొగత వాటర్ ఫాల్స్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. లతొ కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా శక్తి క్యాంటీన్ లలో ఆహారం, అమ్మ చేతి వంటల ఉండాలని , నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లు దేశానికే ఒక బ్రాండ్ గా నిలవాలని , స్థానిక వనరులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ ను త్వరలోనే రూపొందిస్తామని , రానున్న ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందించడంతో పాటు మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటు కు అన్ని రకాల ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందించడంతోపాటువడ్డీ లేని రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.రాష్ట్రం లో ఉన్నా మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో బ్యాంక్ లీకేజీ ద్వారా అందించడం జరుగుతుందని, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించడం జరుగుతుందని, నూతనమైన ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే మహిళలు మి సేవ కేంద్రాలు , ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీ ఫాంలు , సోలార్ లైట్స్ , అదేవిధంగా పాఠశాలల్లో ఏక రూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించామని పేర్కొన్నారు.అనంతరం బొగత జలపాతం ను సందర్శించి వరద ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, ఓ ఎస్ డి మహేష్ బాబా గీతే, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, డి ఆర్ డి ఓ, శ్రీనివాస్ కుమార్, డి డబ్లూ ఓ, స్వర్ణ లత లెనినా, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య సేవలను వినియోగించుకున్న టీజేయు కుటుంబ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)




ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు టీ జే యూ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలోని సుమంత్ కంటి హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని విజయవంతం చేసిన టీ జే యూ కుటుంబ సభ్యులకు , టీ జే యూ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబాకి ఆత్మకూరు టీ జే యూ మండల కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ , నోముల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# అధ్యక్ష పదవి కి రాజీనామా చేసిన పల్లేటి లక్ష్మణ్ మాదిగ




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఎమ్మార్పీఎస్ తెలంగాణ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న పల్లేటి లక్ష్మణ్ మాదిగ మేడి పాపయ్య సంఘం నుండి పూర్తిగా వై తొలుగుతున్నట్టు సోమవారం ప్రకటన లో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగకు తన రాజీనామా లేఖను అందజేయనున్నట్లు చెప్పారు. ఎలాంటి ఎజెండా లేని సంఘంలో విలువలు చంపుకొని పని చేయలేనని పేర్కొన్నారు. ఇప్పటినుండి మేడి పాపయ్య సంఘానికి నాకు ఎలాంటి సంబంధం లేదు. నా మనస్ఫూర్తిగా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నాను ఎవరు ఒత్తిడి గాని లేదు నా మనస్పూర్తిగా సంఘం నుంచి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.

# నేడు అసెంబ్లీలో ప్రకటన చేయాలి

సంగిశెట్టి క్రిస్టఫర్

యాదాద్రి భువనగిరి జులై 22 ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ త్యాగాల.పునాదులతో ఏర్పడిన రాష్ట్రంలో. గత పది సంవత్సరాల నుండి అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులపై ఆశలు చిగురింప చేశారని ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఉద్యమకారులకు నమ్మకం ఉన్నదని కానీ ఇప్పటికీ ఆలస్యమైనందున వెంటనే అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం హెల్త్ కార్డులు గుర్తింపు కార్డులు. ఇచ్చి ప్రభుత్వం మరో చరిత్ర తిరగరాయాలని అవి చేసినట్లయితే ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు పాటు అధికారంలో ఉండడం ఖాయమని ఆయన అన్నారు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గం లోని ఉద్యమకారులను వారి సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని అన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి.

జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ధర్న

ఫిక్స్డ్ వేతనం రూ,,18,000 లు నిర్ణయించి చెల్లించాలి.






ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణం సోమవారం ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ఆశా వర్కర్స్ ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసినారు ఈ సందర్భంగా ఎస్.శోభ ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..ఆశా వర్కర్స్ గత 19 సంవత్సరాలుగా కనీస వేతనానికి నోచుకోకుండా అనేక పని భారంతో కాలమెల్లదిస్తున్నారు.గత శాసనసభ ఎన్నికలకు ముందు సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నేటికి నెరవేర్చాలేదు. మాకు ఏ ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయడం లేదు. రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి ఫిక్స్డ్ వేతనం 18,000 నిర్ణయించి,ఈఎస్ఐ, పీఎఫ్ మరియు ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని, ఇన్సూరెన్స్ 50 లక్షలు,పెన్షన్ రూ. 10వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం 5 లక్షలు, రిజిస్టర్ బుక్కులు , యూనిఫామ్స్,గతంలో పెరిగిన జీతాల ఏరియర్స్, లెప్రసీ ,పోలియో టీకా, ఎలక్షన్ డ్యూటీ బిల్లులు , ఎగ్జామ్స్ సందర్భంగా పని చేసిన బిల్లులు,తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలి.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. ఆశాల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని. ఆశలకు నష్టం కలిగించే పరీక్షను రద్దు చేయాలని, ఆశల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశాల సమస్యలు పరిష్కరించాలి.లేకుంటే రాబోయే రోజుల్లో ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మ, విజయలక్ష్మి, సునీత, కవిత, సుజాత, అరుంధతి, భాగ్యలక్ష్మి, ఆయా మండలాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశాలకు ఫిక్స్ డు వేతనం ఇవ్వాలని కలెక్టర్ ఆఫీస్ ముందు ములుగు జిల్లా సిఐటియు ధర్నా.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జూలై 22 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం, గతంలో సమ్మె సందర్భంగా హెల్త్ కమీషనర్ హామీ ప్రకారం ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18000 రూపాయలు ఈ అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం చేసి ప్రకటించాలని, రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం లో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్స్ ధర్నా చేయడం జరిగింది. అనంతరం కలెక్టరేట్ ఏ ఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ, ఆశా వర్కర్స్ గతంలో 15 రోజులు సమ్మె పోరాటం చేసినప్పుడు, కాంగ్రెస్ మేనిఫెస్టో లో పెట్టిన హామీలు, కమీషనర్ తో జరిగిన, చర్చల హామీలు వెంటనే అమలుకు పూనుకో వాలని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆశాల సమస్యల పై ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రకటన జారీ చేయాలనీ అన్నారు. కమిషనర్ హామీ ఇచ్చిన ప్రకారం రిజిస్టర్స్,రికార్డు లు వెంటనే ఇవ్వాలని,50లక్షలు ప్రమాదం భీమా, మట్టి ఖర్చులు యాభై వేల రూపాయలు ఇస్తామని, కమీషనర్ హామీ కూడా నేటికీ సర్క్యూలర్ ఇవ్వలేదనీ అన్నారు. వెంటనే సర్క్యూలర్ ఇవ్వాలని అన్నారు.గతం లో మాదిరిగా ప్రతి నెల రెండవ తేదీన వేతనాలు ఇవ్వాలని, పి ఎఫ్, ఈ ఎస్ ఐ, సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వాలని, ఆశాలకు జాబ్ చార్ట్ రూపొందించాలని,ఆశలకు ఏ ఎన్ ఏం గా ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గుండెబోయిన రవిగౌడ్, ఆశా యూనియన్ జిల్లా అధ్య క్షురాలు ఆర్ నీలాదేవి, ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల,శ్రావ్య, నాగమణి, శోభ,రాజ్యలక్ష్మి,కవిత,ప్రభావతి,కనకలక్ష్మి,జ్యోతి,దేవేంద్ర,సమ్మక్క, కుమారి, రాధ,మాధవి, సౌజన్య,సుధారాణి ,సరిత,రజిత,అరుణ, పార్వతి,సవిత, అనిత, సంధ్య,స్వరూప తదితరులు 15 పి హెచ్ ల నుండి 350 మంది పాల్గొన్నారు.

రేవల్లి:- మండల కేంద్రంలో మత్స్యకారుల సంగం నాయకులు బీసీ డి నుండి బీసీ ఏ కు మార్చాలని ఏం.ఆర్.ఓ కు వినతి పత్రం అందజేశారు బీ.సీ ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని దాని నెరవేర్చాలని అన్నారు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు మంజూరు చేయాలని చెరువులు కుంటలపై ముదిరాజ్ లకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలని మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా 75% సబ్సిడీతో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రేవల్లి మండల అధ్యక్షుడు కాల కురుమయ్య గోపాలపేట్ మండల అధ్యక్షులు బొల్లెద్దుల బాలరాజు మండల కేంద్రంలోని గ్రామాల అధ్యక్షులు సురేష్ కాశన్న, గోవర్ధన్, బిచ్చన్న , కృష్ణ శ్రీనివాస్ సైదులు రాజయ్య మల్లేష్ గ్రామ సభ్యులు పాల్గొనడం జరిగినది



# చేర్యాల మార్కెట్ చైర్మన్ కు సన్మానం

ప్రజాగొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన చేర్యాల నూతన మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన నల్ల నాగుల శ్వేత వెంకటాచారి, నీ కట్కూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు, అనంతరం కాంగ్రెస్ నాయకులు ఏనుగుల శ్రీధర్ మాట్లాడుతూ మాట్లాడుతూ, యువతకు కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఇచ్చి మార్కెట్ చైర్మన్ ఎంపిక కావడం చాలా సంతోషకరమని, అన్నారు, అనంతరం నల్ల నాగుల శ్వేత వెంకటాచారి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రైతుల పక్షాన నిరంతరం కృషి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య నాయకుల కు ఘన సన్మానాలు

## వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న ఆర్య వైశ్యులు.

ప్రజా గొంతుకప్రతినిధి/బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు వనభోజనాల కార్యక్రమం శ్రీనిధి ఫంక్షన్లో ఘనంగా జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా యూత్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో ఆర్యవైశ్యులు అందరూ ఐక్యమత్యంతో ఉండి ప్రజాసేవ చేయడానికి ముందుండాలని, గతంలో వినాయకుల పంపిణీ ,పేద కుటుంబాలకు సహాయం, పెళ్లిలకు పుస్తెమెట్టలు, ఆర్థిక సహాయం అందించడం, జరిగింది అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరం ఐక్యమత్యంతో ఉండి ప్రజాసేవలో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా రాజేశ్వర్, పిన్న ఉపేందర్, కొత్తపల్లి రాజయ్య ,కొత్తపల్లి కాశీపతి, జిల్లా వెంకటేశం ,దొంతుల చంద్రమౌళి ,సిరిపురం రాజేశం ,జిల్లా నర్సింగరావు , కొత్తపల్లి కిరణ్ ,జనగామ జిల్లా అధ్యక్షులు , బిజ్జాల నవీన్, సెక్రెటరీ ఉపేందర్, విజయ్ ,ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షులు జిల్లా సందీప్ తదితరులు పాల్గొన్నారు.



